# అధికారంలో చేసిన తప్పులకు కేటీఆర్ జవాబు చెప్పాలి

**ప్రజల విశ్వాసమే కాంగ్రెస్ బలం**
**ప్రజల మద్దతుతోనే గెలిచా.**
**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**



పరకాల, జూన్ 23: (వుదయం ప్రతినిధి) బీఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకోవాలంటే గత పాలనలో చేసిన తప్పులను అంగీకరించి ప్రజలకు క్షమాపణ చెప్పాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సూచించారు. మంగళవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చినా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంకా వాస్తవాలు గ్రహించలేదని విమర్శించారు. గత పాలనలో చేసిన తప్పులు, రైతులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలుపై బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలనలో చేసిన అప్పులను చెల్లిస్తూ రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు.
ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫామ్‌హౌస్ రైడ్‌పై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై కూడా వివరణ ఇవ్వాలని కోరారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్‌కు లేదని పేర్కొంటూ, ప్రస్తుతం పార్కులో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసంతోనే తాను గెలిచానని, డబ్బులతో రాజకీయాలు చేయలేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో రౌడీయిజానికి తావు లేదని, ప్రజలు ప్రశాంతంగా జీవించేలా పాలన అందించడమే తన నిబద్ధత అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.

# బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



భూపాలపల్లి జూన్ 23(వుదయం విలేకరి)
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9వ మరియు 10వ వార్డుల్లో సోమవారం గాలి వాన కారణంగా దెబ్బతిన్న ఇళ్లను, పూరిగుడిసెలను చెట్లు విరిగి పడిన ప్రాంతాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం పరిశీలించి బాధితులను పరామర్శించారు ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడిన ఎమ్మెల్యే జరిగిన నష్టంపై వివరాలు తెలుసుకొని, రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులను వెంటనే సమగ్ర నివేదిక తయారు చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు బాధితులకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.గాలి వానకి ఇంటి పైకప్పులు పూర్తిగా దెబ్బతిన్న అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద రూ.2 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 9వ మరియు 10వ వార్డుల కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, రెవెన్యూ అధికారి మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# సూర్య తండలో భక్తిశ్రద్ధల నడుమ దుర్గమ్మ, బొడ్రాయి విగ్రహా ప్రతిష్ఠాపన



మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి, జూన్ 23 (వుదయం ప్రతినిధి): మండలం సూర్య తండ గ్రామంలో నిర్వహించిన ఆంజనేయస్వామి, దుర్గమ్మ అమ్మవారి ,నూతన బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆంజనేయస్వామి, దుర్గమ్మ అమ్మవారికి, బొడ్రాయి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం గ్రామ పెద్దలు, భక్తులు, స్థానిక ప్రజలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పే ఇటువంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, ఇతర ప్రజాప్రతినిధులకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి, ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, చెవ్వ కాశీనాథం, కనుకుట్లఅశోక్,సర్పంచులు ,ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనం ఇచ్చి చట్టపరమైన చిక్కుల్లో పడొద్దు – పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




వరంగల్ క్రైం, జూన్ 23 (వుదయం ప్రతినిధి) : వాహనదారులు మైనర్లకు వాహనం అందజేసి వారి కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాలకు వాహన యజమాని చట్టపరమైన చిక్కుల్లో పడోద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రతి పోలీసు అధికారి నిరంతరం కృషి చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం, కార్యక్రమాలను నిర్వహిస్తున్న కొంత మంది వాహనదారుల బాధ్యతరాహిత్య కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతునే వున్నాయి. ప్రధానం ఈ రోడ్డు ప్రమాదాలు అధికంగా మైనర్ వాహనదారుల కారణంగా అధికంగా జరుగుతున్నాయి. గత రెండు రోజుల క్రితం పర్వతగిరి పోలీస్ స్టేషన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వృద్దులతో పాటు, ఒక మైనర్ బాలుడు మరణించగా, మరో మైనర్ బాలుడు తీవ్ర గాయలతో ప్రస్తుతం చికిత్స పోందుతున్నాడు. ఈ రోడ్డు ప్రమాదానికి ప్రధాన కారణంగా మైనర్ బాలుడు అతి వేగంగా వాహనం నడుపుతూ ఇద్దరు వృద్దులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా ఢీ కోట్టడం కారణంగానే సంఘటన స్థలంలోనే మైనర్ బాలుడితో పాటు ఏ పాపం ఎగురుగని ఇద్దరు వృద్దులు మరణించారు. ఈ సంఘటన చాలా బాధకరమైన విషయం. ఈ సంఘటనపై ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన విషయమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలకు కట్టుబడి వుండాలని, ముఖ్యంగా మైనర్లకు వాహనం అందజేయడం చట్టరీత్యా నేరమని, ఇలా మైనర్లకు వాహనం అందజేయడం ద్వారా మైనర్ల డ్రైవింగ్ కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాలకు వాహన యజమాని లేదా మైనర్ తల్లిదండ్రులు బాధ్యులుగా చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో వారిని జైలులు తరలించడం కూడా జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులను హెచ్చరించారు. ఇకనైన వాహనదారులు తమ వాహనదారులు మైనర్ డ్రైవర్లకు వాహనాలు అందజేయడం లేదా వారిని ప్రోత్సహించవద్దని పోలీస్ కమిషనర్ వాహనదారులకు హితవు చేసారు.

# ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



చిట్యాల జూన్ 23(వుదయం ప్రతినిధి) చిట్యాల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, మహనీయ దేశభక్తుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా నాయకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏటా జూన్ 23న 'బలిదాన్ దివస్' (త్యాగ దినోత్సవం)గా దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారుఅని దేశ సమగ్రత కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలను స్మరిస్తూ పలు కార్యక్రమాలు చేపడతారు అని అన్నారు సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా, సనాతన ధర్మ రక్షణే ధ్యేయంగా భారతీయ జనసంఘ్‌ను స్థాపించిన మార్గదర్శి, అఖండ భారతమే ఆదర్శంగా, ప్రజల సంఘటిత శక్తే సిద్ధాంతంగా పనిచేసిన కర్మశీలి ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహీ చలేగా అనే నినాదంతో దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు అర్పించిన ధైర్యశాలి, జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్య చైతన్యశీలి అని అన్నారు. స్వతంత్ర భారతదేశ తొలి పరిశ్రమల మంత్రిగా, జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక హోదా వ్యతిరేకిస్తూ పోరాటం చేసిన ఆయన, 1953లో అనుమానాస్పద పరిస్థితుల్లో జైలు లో ప్రాణాలు కోల్పోయారు.అని తెలిపారు డాక్టర్ ముఖర్జీ 'ఏక్ బిధాన్, ఏక్ నిషాన్, ఏక్ ప్రధాన్' అనే సూత్రంతో దేశానికి ఒకే చట్టం, ఒకే ప్రధాని, ఒకే జెండా ఉండాలని గళమెత్తారు అని ఆయన ఆశయాలే నేటి భారతీయ జనతా పార్టీకి మార్గదర్శక శక్తిగా నిలుస్తున్నాయన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ ఓదెల శ్రీహరి కేంసారపు ప్రభాకర్ చెన్నవేని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి మండలం లో ఘోర రోడ్డుప్రమాదానికి గురై మరణించినకుటుంబాలను పరామర్శించిన

**వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్**





పర్వతగిరి , జూన్ 23 ( వు దయం ప్రతినిధి ) : పర్వతగిరి మండలంలో వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు మంగళవారం అరూరి రమేష్ ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన తురుకల సోమారం గ్రామానికి చెందిన వడ్లకొండ ఎల్లగౌడ్ , యం.డి అహ్మద్ ఇటీవల ఘోర రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మరణించారు.ఈ విషయం తెలుసుకొని నేడు ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి ప్రగాఢసానుభూతి తెలియచేసారు.అనంతరం చౌటపల్లి లో ఇటీవల మరణించిన తోట కొమురు మల్లు కుమారుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట స్వామి కుటుంబ సభ్యులను, అనంతరం పర్వతగిరి మండల కేంద్రంలో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బుద్దె చరణ్ కుటుంబ సభ్యులను నేడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, చరణ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన అంకటి మల్లేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకుని, వారి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు.తదుపరి పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ గ్రామానికి చెందిన దొనికేన శ్రీనివాస్ గౌడ్ (చికెన్ సెంటర్ ) ప్రమాదవశాత్తు తాటిచెట్టు నుంచి కిందపడడంతో మృతి చెందిన నేపథ్యంలో, నేడు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్ గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.ఈ పరామర్శలో పర్వతగిరి సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్, మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,ఏయంసీ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్, స్థానిక మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు,సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్,మండల నాయకులు చీమల బిక్షపతి, మట్టపెల్లి చిన్నమాధవరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మట్టపెల్లి వంశీ రావు, చిడిమిళ్ల అశోక్, గుర్రం యాదగిరి, సూరినేని దయాకర్ రావు, గౌరారపు రాజు, బాధవత్ వెంకట్ రామ్,బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్,అశోక్ రావు,బొట్ల మధు,జూల్లపెల్లి దేవేందర్ రావు,మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, కొల్లూరి వెంకటేశ్వర్లు,బానోత్ వెంకన్న,గంధం బాలరాజు,జంగిలి యాకయ్య, బాలే వెంకటరాజు,సముద్రాల సాంబయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు చిన్నపెల్లి విజయ, కొప్పు రాజు, ఇస్లావత్ హరీష్,నాయకులు జంగా వీరమల్లు,బొట్ల భాస్కర్, దబ్బేట నరేష్,చింతపట్ల సునీల్ రావు, నారెడ్ల చంద్రయ్య,పిండి వెంకన్న,దొనికేన రాజు,మాడుగుల అఖిల్, సోషల్ మీడియా నాయకులు చిన్నపెల్లి అజయ్ తదితరులు ఉన్నారు.

# కోటి మంది ఆడపడుచులను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ సంకల్పం గొప్పది

**– ఏనుగల్లు సర్పంచ్ తొర్రి పద్మ – కుమార్**



పర్వతగిరి , జూన్ 23 ( వుదయం ప్రతినిధి ) :పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద మహిళా గ్రామసభ నిర్వహించడం జరిగింది దీనికిగాను ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ తొర్రి పద్మ - కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళలకు సాధికారత కల్పించాలని ప్రతి రంగంలో మహిళలు ముందుండాలని గ్రామంలో వారికి ఒక ప్రత్యేక హోదా కల్పించాలని వారిని ఉద్దేశించి వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ బంకుల నిర్వహణ, సోలార్ నిర్వహణ, ఇందిరమ్మ ఇల్లు కూడా వారి పేరు మీదనే మంజూరు చేస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు.మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కుటుంబాలకు నల్ల పన్ను, ఇంటి పన్ను, రద్దు చేస్తామని సర్పంచి గారు ప్రకటించడం జరిగినది కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి కోరారు. మహిళలు ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకంలో మహిళలు ప్రత్యేకంగా నిలవాలని వ్యవసాయ రంగంలో గానీ, ప్రభుత్వం అందించే ప్రోహాత్సలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా బలపడే విధంగా సామాజికంగా ముందు వరుసలో నిలవడానికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా మహిళలకు స్ఫూర్తిని కలిగించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ,వార్డ్ మెంబర్లు, మహిళలు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సురయపల్లి రైతువేదికలో విత్తన మేళా నిర్వహణ



మంథని, జూన్ 23: (వుదయం ప్రతినిధి)
మంథని మండలం సురయపల్లి రైతువేదికలో మంగళవారం విత్తన మేళా కార్యక్రమం ఏవో నవ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం బోనస్ అందిస్తున్న ఏడు రకాల సన్న వరి విత్తనాలపై అవగాహన కల్పించారు.ప్రభుత్వం BPT-5204, =చీ=-15048, KNM-1638, జై శ్రీరామ్, ఎమీ సోనా, WGL-44, KNM-7715 రకాల సన్న వరికే బోనస్ అందిస్తోందని తెలిపారు. రైతులు ఈ రకాల విత్తనాలను సాగు చేసి ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
అలాగే, రాబోయే శనివారం నుంచి పెద్దపల్లి జిల్లాలో యూరియా అందుబాటులో ఉంటుందని, రైతులు అవసరమైన మేరకు సకాలంలో పొందాలని కోరారు. రైతులు తమ మొబైల్ నంబర్లను నవీకరించుకోవడానికి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ, మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, సురయపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# డిగ్రీ సీటు కన్ఫర్మేషన్‌కు 'సిసి ఓటిపి' తప్పనిసరి: పింగిళి కళాశాల ప్రిన్సిపాల్



హనుమకొండ టౌన్, జూన్ 23 (వుదయం ప్రతినిధి) : దోస్త్ (ఙూూ) ద్వారా డిగ్రీ సీట్లు పొందిన విద్యార్థులు తమ అడ్మిషన్లను ఖరారు చేసుకోవడానికి 'సిసి ఓటిపి' (జజ ూూ) తప్పనిసరి అని హనుమకొండ వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులు గమనించవలసిన ముఖ్యమైన వివరాలను ఆయన వెల్లడించారు.?3వ ఫేజ్ అప్డేట్: మూడవ ఫేజ్ సీట్ కన్ఫర్మేషన్ సమాచారం ఈ నెల 25 లోగా విద్యార్థుల మొబైల్స్‌కు అందుతుంది. సీట్లు వచ్చిన వారు జూన్ 26 నుండి జులై 2 లోపు సీటును అలాట్‌మెంట్ చేసుకోవడంతో పాటు అక్నాలెడ్జ్‌మెంట్ ఆర్డర్ కాపీని డౌన్‌లోడ్ చేసుకోవాలి.?కళాశాల రిపోర్టింగ్ (ఫేజ్ 1, 2, 3): మొదటి, రెండు, మూడు ఫేసుల్లో సీట్లు పొందిన విద్యార్థులందరూ జూన్ 27 నుండి జులై 4వ తేదీ లోపు కళాశాలకు వచ్చి రిపోర్ట్ చేయాలి.?కావలసిన పత్రాలు, ఒరిజినల్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (ుజ), అడ్మిషన్ జిరాక్స్ పత్రాలతో పాటు దోస్త్‌కు రిజిస్టర్ అయిన మొబైల్ ఫోన్‌ను తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలి.? అడ్మిషన్ సెక్షన్‌లో 'సిసి ఓటిపి' చెబితేనే సీటు కన్ఫర్మ్ అవుతుంది. లేనిచో సీటు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రిన్సిపాల్ హెచ్చరించారు.?కళాశాలలో అందుబాటులో ఉన్న బి.ఏ, బి.కాం (కంప్యూటర్స్ / బ్యాంకింగ్ ు ఇన్సూరెన్స్), బి.బి.ఎ (రిటైల్ ఆపరేషన్స్), బి.ఎస్సీ (ఫిజికల్ సైన్స్ / లైఫ్ సైన్స్ / హెల్త్ కేర్ / డైరీ, పౌల్ట్రీ మేనేజ్‌మెంట్) కోర్సులలో (ఇంగ్లీష్ మీడియం) సీట్లు సాధించిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రైతులు విత్తన మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి



రాయపర్తి, జూన్ 23 (వుదయం ప్రతినిధి):రైతులకు వారి గ్రామాల చెంతనే నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలన్న తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయపర్తి రైతు వేదికలో విత్తన మేళాను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఇలందు మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, రాయపర్తి గ్రామ సర్పంచ్ సహేంద్ర బిక్షపతి, మండల వ్యవసాయ అధికారి వీరభద్రం ప్రారంభించారు.రైతులకు వివిధ రకాల బ్రాండ్లు, నాణ్యమైన విత్తన రకాలు ఒకే చోట లభించేలా విత్తన డీలర్లు రైతు వేదిక ప్రాంగణంలో ప్రత్యేక విక్రయ స్టాళ్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం బోనస్ ప్రకటించిన అన్ని రకాల వరి ధాన్య విత్తనాలు ఈ స్టాళ్లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేసి ప్రభుత్వ బోనస్‌ను పొందాలని సూచించారు.స్టాళ్లలో ఆర్ఎన్ఆర్-15048, బిపిటి-5204, హెచ్ఎంటి సోనా, కె ఎన్ ఎం-1638, కే ఎన్ ఎం-7715, జై శ్రీరామ్, డబ్ల్యూ జి ఎల్-44 వంటి వరి విత్తన రకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 25 కిలోల సంచుల ధర రూ.1100 కాగా, 20 కిలోల సంచుల ధర రూ.980గా నిర్ణయించినట్లు వెల్లడించారు.మండల వ్యవసాయ అధికారి వీరభద్రం మాట్లాడుతూ, ఈ స్టాళ్లు జూన్ 30, 2026 వరకు రైతులకు అందుబాటులో ఉంటాయని, వరి విత్తనాలతో పాటు కంది, పెసర వంటి పప్పుధాన్యాల విత్తనాలు కూడా లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది కావ్య, క్రాంతి పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి: తాళ్ల శ్యామ్‌రాజ్



నడికూడ, జూన్ 23: (వుదయం ప్రతినిధి నడికూడ గ్రామ ముదిరాజ్ సంఘానికి జీవనోపాధి ఆధారమైన చెరువులు, కుంటల శిఖం భూములను కొందరు భూ అక్రమార్కులు ఆక్రమించుకుంటున్నారని సంఘం చైర్మన్ తాళ్ల శ్యామ్‌రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. సంఘానికి చెందిన పెద్ద చెరువులో అక్రమంగా బావులు త్రవ్వడం, మోరంతో భూములను స్వాధీనం చేసుకోవడం వంటి చర్యల వల్ల ముదిరాజ్ కుటుంబాల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు. ఈ సమస్యపై గత ఏడాది నుంచి పలుమార్లు తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం లభించలేదని అన్నారు.
చెరువుల అసలు హద్దులను గుర్తించి, శిఖం భూములపై జరుగుతున్న ఆక్రమణలను తొలగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ముదిరాజ్ సంఘం ఆధారపడిన చెరువులు, కుంటలను పరిరక్షించకపోతే తమ జీవనోపాధి పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని శ్యామ్‌రాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి చెరువుల హద్దులు నిర్ణయించి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పిచ్చేరాగాడి తాండకు పలు అభివృద్ధి పనులకు అనుమతులు



. కోహీర్ జూన్ 23
(వుదయం ప్రతినిధి)

కోహీర్ మండలం లోని పిచ్చేరాగాడి తాండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నవ యువ నాయకులు తండా సర్పంచ్ కుమారుడు వినోద్ రాథోడ్ మంగళ వారం నాడు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ హైదరాబాద్ లోని మినిస్టర్ క్వాటర్స్ లో మర్యాద పూర్వకంగా కలసి పలు అభివృద్ధి పనులు కావాలని కోరడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ వెంటనే వివిధ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.ఈ సందర్బంగా పిచరాగడి తాండ సర్పంచ్ ఎంపి కి శాలువాతో సత్కారించి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పిచ్చేరేగాడి తాండకు పలు అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వడం చాలా ఆనందంగ ఉంద్దన్నారు ఇ లాగే అన్ని అభివృద్ధి పనుల్లో మాకు సపోర్ట్ చేయాలనీ ఆకాంక్షించారు

# ఎండిన నేల.. ఎగసిన మంట!

గద్వాల జూన్ 23
(వుదయం బ్యూరో)



కాలం కాలరాస్తోంది.. వరుణుడు వంచించడంతో జోగులాంబ గద్వాల జిల్లాలో అన్నదాతల ఆశలు అడియాసలవుతున్నాయి. ఆషాఢం ముంగిట ఆకాశం కరుణిస్తుందని నమ్మి, అప్పులు తెచ్చి పెట్టుబడులు కుమ్మరించిన నల్లరేగడి రైతుకు ఇప్పుడు కన్నీరే మిగులుతోంది. జూన్ ఆఖరుకు వచ్చినా వానజాడ లేకపోగా.. భానుడు రౌద్రరూపం దాల్చడంతో మొలక దశలోనే పంటలు మాడిపోతున్నాయి. కంటి ముందే చేన్లు ఎండిపోతుంటే, ఏం చేయాలో పాలుపోక రైతాంగం గుండెలు బాదుకుంటోంది.నిలువునా దహిస్తున్న 'భానుడి' ప్రతాపం! ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌పై ఎన్నో ఆశలతో జిల్లా రైతులు పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ పంటల సాగుకు శ్రీకారం చుట్టారు. తొలకరి పలకరింపుతో వేలాది ఎకరాల్లో విత్తనాలు నాటారు. కానీ, ఆ ఆనందం ఎంతోకాలం నిలవలేదు. రుతుపవనాలు ముఖం చాటేయడంతో గత కొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరిగిపోయాయి.భూమిలో తేమ శాతం పూర్తిగా హరించుకుపోవడంతో..ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న పత్తి మొలకలు ఎండల తీవ్రతకు నిలువునా ఎండిపోతున్నాయి. కొన్నిచోట్ల విత్తనాలు మొలకెత్తకుండానే భూమిలోనే మాడిపోతున్నాయి.గద్వాల జిల్లాలోని పలు మండలాల్లో పగుళ్లు బారుతున్న పొలాలు రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పాతాళానికి జలాలు.. పొంచి ఉన్న తాగునీటి ముప్పువర్షాభావ పరిస్థితులు సాగు రంగాన్నే కాక, జిల్లా పర్యావరణాన్ని సైతం కుదిపేస్తు న్నాయి. వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలమట్టాలు ప్రమాదకరంగా పడిపోతు న్నాయి. బావులు, బోరుబావులు ఇప్పటికే ఎండిపోతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులు కొనసాగితే, పంటల నష్టంతో పాటు గ్రామాల్లో గుక్కెడు తాగునీటి కోసం కుండలు పట్టుకుని రోడ్లపైకి రావాల్సిన భయానక ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే మేల్కోవాలి! ఈ సంక్షోభ సమయం లో ప్రభుత్వం, వ్యవసాయ శాఖ యుద్ధప్రాతిపదికన స్పందించాలి. క్షేత్రస్థాయిలో కరవు పరిస్థితులను సమీక్షించి, ప్రత్యామ్నాయ పంటల (పెసర, మినుము, తృణధాన్యాలు) సాగుపై రైతులకు తగిన మార్గదర్శకత్వం చేయాలి. విత్తన నష్టాన్ని పూడ్చేందుకు సబ్సిడీపై ప్రత్యామ్నాయ విత్తనాలు సరఫరా చేయడంతో పాటు, రైతాంగాన్ని ఆదుకునేందుకు తక్షణ సాయం ప్రకటించాలని ప్రజా సంఘాలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం



రతంగ్ పాండు రెడ్డి

నారాయణపేట టౌన్ జూన్ 23(వుదయం ప్రతినిధి)

జనసంఘ్ నేత డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దామని బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి పిలుపునిచ్చారు.
మంగవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ శామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ ను పురస్కరించుకొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురామయ్య గౌడ్ , పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ సీనియర్ నాయకులు రఘువీర్ యాదవ్ ,మిర్చి వెంకటయ్య, సైదప్ప ,ఆశప్ప నక్క సత్యనారాయణ , పాండు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుస్తకాలు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రుల దోపిడీపై విద్యాశాఖకు ధర్మ సమాజ్ పార్టీ ఫిర్యాదు



ముషీరాబాద్,
జూన్ 24 (వుదయం)

ధర్మ సమాజ్ పార్టీ ముషీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు గూడపర్తి సంతోష్ ఆధ్వర్యంలో కవాడిగూడ ప్రాంతంలోని కేజీకే విద్యాభవన్ మరియు కేంబ్రిడ్జ్ స్కూల్ యాజమాన్యాలపై విద్యాశాఖ డిప్యూటీ ఈఓకు ఫిర్యాదు లేఖ అందజేశారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ, కవాడిగూడలోని ఈ రెండు పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులను తమ పాఠశాలల్లో విక్రయిస్తున్న పుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫాంలనే తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని ఆరోపించారు. మార్కెట్లో అదే విద్యా సామగ్రి తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నప్పటికీ, పాఠశాలల వద్దే కొనుగోలు చేయాలని బలవంతం చేయడం వల్ల తల్లిదండ్రులు అధిక ధరలు చెల్లించి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇప్పటికే భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ, ఈ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. సరిపడా తరగతి గదులు, పరిశుభ్రమైన వాష్‌రూములు, ఫైర్ సేఫ్టీ పరికరాలు వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థుల భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను దోపిడీ చేసే ధోరణిని ప్రభుత్వం వెంటనే అరికట్టాలని, విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యాశాఖ నిబంధనలకు అనుగుణంగా విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ ఫిర్యాదుపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ విజ్ఞప్తి చేసింది..
కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్,సాయి గోపాల్,మనోజ్ కుమార్

# గద్వాలలో కుక్కల ఉన్మాదం: రక్తసిక్తమైన జమ్మిచెడు!

*** పిచ్చికుక్క వీర విహారం.. చిన్నారులు, వృద్ధులే లక్ష్యంగా విచక్షణారహిత దాడి**
*** నిమిషాల వ్యవధిలో 15 మందిపై లంఘించి.. కోరలు చాచిన వైనం**
*** రక్తపు మడుగులో బాధితులు.. గద్వాల ఆసుపత్రికి క్యూ**
*** మున్సిపల్ నిర్లక్ష్యంపై జనాగ్రహం.. భయంతో వణుకుతున్న జిల్లా కేంద్రం**

గద్వాల, జూన్ 23
(వుదయం బ్యూరో)



జిల్లా కేంద్రంలో వీధికుక్కలు సాగించిన రక్తపాతం స్థానికులను హడలెత్తించింది. జమ్మిచెడు ప్రాంతంలో మంగళవారం ఉదయం ఒక పిచ్చికుక్క సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. ఒక్కసారిగా ఉన్మాదంతో ఊగిపోయిన ఆ శునకం.. కంటపడిన వారిపై కక్షగట్టినట్లు లంఘించింది. వయసుతో నిమిత్తం లేకుండా, చిన్నారులు, మహిళలు, వృద్ధులపై విచక్షణారహితంగా దాడి చేసి కోరలు దించింది. నిమిషాల వ్యవధిలోనే ఏకంగా 15 మందిని తీవ్రంగా కరిచి, మాంసం ముద్దలు పీకేయడంతో జమ్మిచెడు వీధులు రక్తసిక్తమయ్యాయి. వీధుల్లో రణరంగం.. ఆర్తనాదాలు! స్థానికుల కథనం ప్రకారం.. నిత్యం ప్రశాంతంగా ఉండే జమ్మిచెడు పరిసరాల్లో ఒక్కసారిగా ఆర్తనాదాలు మిన్నంటాయి. కాలనీ వీధుల్లో సంచరిస్తున్న ఓ కుక్క అకస్మాత్తుగా రౌద్రరూపం దాల్చింది. రోడ్డుపై వెళ్తున్న చిన్న పిల్లలను, పనుల నిమిత్తం బయటకు వచ్చిన వృద్ధులను లక్ష్యంగా చేసుకుని ముఖాలు, కాళ్లపైకి ఎగబాకింది. కుక్క దాడి తీవ్రతకు బాధితులు కిందపడి కేకలు వేస్తున్నా వదలకుండా విరుచుకుపడింది. ఈ ఊహించని దాడితో కాలనీ నిమిషాల వ్యవధిలోనే భీతావహంగా మారింది. తీవ్ర రక్తస్రావంతో విలవిల <లాడుతున్న 15 మంది బాధితులను స్థానికులు హుటాహుటిన గద్వాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులతో ఆసుపత్రి ప్రాంగణం కిక్కిరిసిపోగా.. వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు.నిమ్మకు నీరెత్తిన యంత్రాంగం.. మండిపడుతున్న జనం! ఈ దారుణ ఘటనపై స్థానికులు మున్సిపల్ అధికారులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. పట్టణంలో కుక్కల సంఖ్య మితిమీరిపోతోందని, గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడికి యత్నిస్తున్నా అధికారులు 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. మున్సిపల్ యంత్రాంగం నిద్రావస్థ వీడకపోవడం వల్లే ఈరోజు 15 మంది ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ ఉన్మాదపు కుక్కను పట్టుకునేందుకు స్థానిక యువకులు కర్రలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, గద్వాల పట్టణంలో వీధికుక్కల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణాలకు గ్యారంటీ ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఓట్లు మనవి.. పీఠాలు వాళ్లవా?

**- గద్వాల కోటల్లో మారని ఆధిపత్య గడి.. బహుజనుల రాజ్యాధికారం ఎండమావేనా?**
**- జెండాలు మోసేందుకేనా అట్టడుగు వర్గాలు?**
**నాయకుల వారసత్వ వైభోగం..**
**- కార్యకర్తల బతుకుల్లో కల్లోలం**
**- సంక్షేమ పథకాలు కాదు.. మాకు కావాల్సింది పాలనాధికారం!**

గద్వాల జూన్ 23
(వుదయం బ్యూరో)



ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులను మార్చే పరమాధికారం ప్రజలదే. కానీ, జోగులాంబ గద్వాల జిల్లా రాజకీయ యవనికపై దశాబ్దాలు గడుస్తున్నా.. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప, అధికార కేంద్రాలు మాత్రం ఇసుమంతైనా కదలడం లేదు. పార్టీల జెండాల రంగులు మారుతున్నాయి, కొత్త నినాదాలు పుట్టుకొస్తున్నాయి. కానీ, రాజకీయ పగ్గాలు మాత్రం కొన్ని నిర్దిష్ట వర్గాలు, కొద్దిపాటి కుటుంబాల చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి. నియోజకవర్గాల్లో జనాభా పరంగా సింహభాగం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, అట్టడుగు వర్గాలు కేవలం ఓటు బ్యాంకుగా, ప్రచార సాధనాలుగా మాత్రమే మిగిలిపోతున్నాయన్న ఆవేదన క్షేత్రస్థాయిలో లావాగా ఉడుకుతోంది.శ్రమ ఒకరిది.. భోగం మరొకరిది! ఎన్నికల వేళ ఎండనక, వాననక పార్టీ జెండాలు మోసి, నాయకుల రాకకై గంటల తరబడి వీధుల్లో నిలబడి, సభలను జయప్రదం చేసేందుకు చెమటోడ్చేది ప్రధానంగా బహుజన శ్రమజీవులే. కానీ, అసలు సారాంశమైన నిర్ణయాత్మక పదవులు, రాజకీయ వారసత్వ స్థానాల విషయానికి వచ్చేసరికి అదే శ్రమజీవి వర్గాలు తెరమరుగు కావడం ఇక్కడి దశాబ్దాల రాజకీయ వైచిత్రి. పొలిటికల్ స్క్రీన్‌పై జెండాలు మోసే చేతులకు, అసెంబ్లీ గేట్లు దాటే భాగ్యం ఎన్నటికీ దక్కదా అన్న నిలదీతలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ సుదీర్ఘ సాంప్రదాయ ఆధిపత్య ధోరణి వల్ల కింది స్థాయి నుండి దూసుకొస్తున్న మేధోసంపత్తి కలిగిన యువ నాయకత్వం తీవ్ర నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోతోంది. నాయకుల 'వ్యూహాలు'.. కార్యకర్తల 'గాయాలు'రాజకీయాల్లో శాశ్వత శత్రుత్వాలు కానీ, మిత్రత్వాలు కానీ ఉండవనేది జగమెరిగిన సత్యం. పైస్థాయిలో నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పరస్పరం చేతులు కలుపుతుంటారు, వ్యూహాలు మారుస్తుంటారు. కానీ, వారి మాటలు నమ్మి క్షేత్రస్థాయిలో ప్రత్యర్థులతో పగలు పెంచుకునే సామాన్య కార్యకర్తల జీవితాలు మాత్రం బూడిదవుతున్నాయి. నాయకుల కోసం వీధుల్లోకి వచ్చి కేసులు, కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా, సామాజికంగా సర్వస్వం కోల్పోతున్నది సగటు కార్యకర్తలే. కాలక్రమంలో నాయకుల మధ్య విభేదాలు సద్దుమణిగి ఒకే వేదికపై వారు నవ్వుతూ కనిపిస్తుంటే.. ఆ ఘర్షణల తాలూకు పోలీసు కేసుల నీడల్లో మగ్గిపోతున్న సామాన్య కుటుంబాల ఆక్రందనలు ఎవరికి వినపడాలి?

ఉచితాల ముసుగులో 'సామాజిక న్యాయం'? అట్టడుగు వర్గాలకు కొన్ని ఉచిత పథకాలు, సంక్షేమ ఫలాలు విదిలిస్తే సామాజిక న్యాయం జరిగిపోయిందని పాలకులు ప్రగల్భాలు పలుకుతున్నారు. నిజానికి సామాజిక న్యాయం అంటే కేవలం లబ్ధిదారులను సృష్టించడం కాదు; విధాన నిర్ణయాలు తీసుకునే చట్టసభల్లో, అధికార నిర్మాణంలో అన్ని వర్గాలకు సమాన సముచిత భాగస్వామ్యం కల్పించడం. బహుజన వర్గాల్లో సమర్థులైన నాయకులకు కొరత లేదు, కానీ వారికి తగిన వేదికలను, టికెట్లను కల్పించడంలో రాజకీయ పార్టీలు ఉద్దేశపూర్వకంగానే వెనకడుగు వేస్తున్నాయనే చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది.ఓటరు మేల్కొంటేనే వ్యవస్థకు మోక్షం!రాజకీయాల్లో మార్పు కేవలం పార్టీల వల్ల రాదు, అది ఓటరు ఆలోచనతోనే ముడిపడి ఉంది. కులాలు, మతాలు, నోట్ల కట్టలు, తాత్కాలిక ప్రలోభాల ప్రాతిపదికన ఓట్లు వేసే సంస్కృతికి స్వస్తి పలకాలి. మన పిల్లల భవిష్యత్తు, ఉపాధి, స్థానిక అభివృద్ధి, విలువల కోసం పనిచేసే నాయకత్వాన్ని ప్రజలు స్వచ్ఛందంగా ప్రోత్సహించాలి. వ్యక్తుల చుట్టూ తిరిగే దాస్యం కంటే, సమాన అవకాశాల కోసం ప్రశ్నించే చైతన్యం ఓటర్లలో పెరగాలి.నిప్పులాంటి నిజం:ఇది కేవలం ఒక హెచ్చరిక కాదు, దశాబ్దాలుగా అణచివేయబడిన ప్రజా బాహుళ్యం యొక్క నిశ్శబ్ద ఆవేదన. జెండాలు మోసే చేతులకు నిర్ణయాలు తీసుకునే స్థాయిని, అధికార దండాన్ని అందించనంత కాలం ప్రజాస్వామ్యం అనే పదానికి సంపూర్ణ అర్థం లభించదు. గద్వాల గడ్డపై ఈ గడిల రాజకీయం బద్దలై, బహుజన రాజ్యాధికారం సిద్ధించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్య పండుగ!

# తాండూరుకు గుండుసున్నా కొడంగల్‌కు జిల్లా ఆసుపత్రి తరలింపు?

**- తాండూరు నియోజకవర్గ ప్రజలకు కోలుకోలేని షాక్....**

తాండూర్
వుదయం ప్రతినిధి జూన్23




ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు ప్రధాన వైద్య శారదగా నిలిచిన తాండూరు జిల్లా ఆసుపత్రి కనుమరుగయ్యే ప్రమాదంలో పడింది. ఈ ఆసుపత్రిని ఇక్కడి నుంచి కొడంగల్‌కు తరలించేందుకు తెరవెనుక పావులు కదులుతున్నాయనే వార్తలు ఇప్పుడు స్థానికంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. తాండూరుకు గుండుసున్నా చుట్టి, ఇక్కడి వైద్య సదుపాయాలను తరలిస్తుంటే.. స్థానిక ప్రజాప్రతినిధులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివాదం ఏమిటి? ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే కాకుండా, పొరుగున ఉన్న కర్ణాటక సరిహద్దు ప్రజలకు కూడా తాండూరు ఆసుపత్రి దశాబ్దాలుగా ఉచిత వైద్య సేవలందిస్తోంది. అయితే, రాజకీయ సమీకరణాలు లేదా ఇతర కారణాల వల్ల ఈ జిల్లా ఆసుపత్రి హోదాను, వైద్య పరికరాలను, సిబ్బందిని కొడంగల్‌కు తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.ప్రజల ఆందోళన: "ఒకవేళ ఇదే నిజమైతే.. తాండూరు పరిసర మండలాల పేద ప్రజలు అత్యవసర వైద్యం కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుంది. ఇప్పటికే ఉన్న సౌకర్యాలను మెరుగుపరచాల్సింది పోయి, ఉన్న ఆసుపత్రిని తరలించడం ఎంతవరకు న్యాయం?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంపై మండిపాటు ఈ వ్యవహారంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాండూరు ప్రజల హక్కులను, ఇక్కడి వైద్య రంగాన్ని కాపాడటంలో వారు పూర్తిగా విఫలమయ్యారని విపక్షాలు, ప్రజలు మండిపడుతున్నారు. తమ పదవులు, రాజకీయ ప్రయోజనాల కోసమే చూసుకుంటున్నారు తప్ప.. తాండూరుకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆసుపత్రి తరలింపు వార్తలపై ఇప్పటివరకు ఏ ఒక్క ప్రజాప్రతినిధి కూడా స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ఆరోపిస్తున్నారు. డిమాండ్లు.. రాబోయే పరిణామాలు తాండూరు జిల్లా ఆసుపత్రిని ఇక్కడే కొనసాగించడమే కాకుండా, ఇంకా ఆధునిక వసతులు కల్పించాలని స్థానిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.స్పష్టత ఇవ్వాలి: ప్రభుత్వం లేదా స్థానిక యంత్రాంగం ఈ తరలింపుపై తాండూరు వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేస్తామని ప్రజలు, వివిధ సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.ముగింపు:తాండూరు ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఈ సున్నితమైన అంశంపై పాలకులు ఎలా స్పందిస్తారో.. తాండూరు ఆసుపత్రిని ఇక్కడే ఉంచుతారా లేదా అనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది. (రిపోర్టర్, తాండూర *కార్మికుల ప్రాణాలతో చెలగాటం : తాండూరుజిల్లా ఆసుపత్రి తరలింపుపై పారిశ్రామిక వర్గాల ఆగ్రహంతాండూరు జిల్లా ఆసుపత్రి తరలింపు వ్యవహారం కేవలం స్థానిక ప్రజల సమస్య మాత్రమే కాదు.. వేలాది మంది పారిశ్రామిక కార్మికుల ప్రాణ సంకటంగా మారుతోంది. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన తాండూరు నియోజకవర్గంలో వాణిజ్యపరంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులు భారీ సంఖ్యలో జీవనం సాగిస్తున్నారు. ఇక్కడి భారీ సిమెంట్ కర్మాగారాలు, మైనింగ్ పరిశ్రమలపై ఆధారపడి బతుకుతున్న కార్మికులకు ఈ జిల్లా ఆసుపత్రి ఏకైక సంజీవని. అలాంటి ఆసుపత్రిని కొడంగల్‌కు తరలిస్తే.. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికుల ప్రాణాలు గాల్లో కలవాల్సిందేనా అని పారిశ్రామిక కార్మిక లోకం ప్రశ్నిస్తోంది. పారిశ్రామిక హబ్‌గా తాండూరు.. కార్మికులకు దిక్కేది?తాండూరు మరియు దాని సరిహద్దు ప్రాంతాల్లో ప్రతిష్టాత్మకమైన భారీ సిమెంట్ కర్మాగారాలు కొలువై ఉన్నాయి:కర్ణాటక రాష్ట్రంలోని కల్లూరు లోచిట్టినాడు సిమెంట్ కర్మాగారం, కర్ణాటక లోని కర్షికాలం ప్రాంతంలోసిమెంట్ ఫ్యాక్టరీమల్కాపూర్ లో అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ,
బెల్కటూర్ లో,ఆదాని సిమెంట్ కర్మాగారం కరణ్‌కోట్ గ్రామంలోని సీసీఐ (CCI) కర్మాగారం(కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతుంది) ఈ కర్మాగారాలతో పాటు వందలాది తాండూరు బండల క్వారీలలో రాత్రింబగళ్లు వేలాది మంది కార్మికులు ప్రాణాలకు తెగించి పనిచేస్తున్నారు. బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పేద కార్మికులు ఇక్కడ ఎక్కువగా ఉన్నారు.అత్యవసర సమయంలో ' తాండూరు ఆసుపత్రి ' పాత్ర * భారీ యంత్రాలతో కూడిన సిమెంట్ ఫ్యాక్టరీలలో లేదా మైనింగ్ ఏరియాలలో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు, లేదా కార్మికులు తీవ్ర అనారోగ్యానికి గురైనప్పుడు తక్షణమే తరలించేది ఈ తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికే. ఇక్కడి అత్యవసర విభాగం వల్లే ఇప్పటి వరకు ఎంతోమంది కార్మికుల ప్రాణాలు కాపాడబడ్డాయి.కార్పొరేట్ వైద్యం కొనే స్తోమత లేని వలస కార్మికులు పూర్తిగా ఈ ప్రభుత్వ దవాఖానపైనే ఆధారపడి ఉన్నారు.కార్మిక సంఘాల హెచ్చరిక: "పరిశ్రమలు, క్వారీలు ఉన్నది తాండూరులో.. ప్రమాదాలు జరిగేది ఇక్కడ. కానీ ఆసుపత్రిని మాత్రం కిలోమీటర్ల దూరంలో ఉన్న కొడంగల్‌కు తరలిస్తారా? దారిలోనే కార్మికులు చనిపోవాలా? ఇంతకంటే దారుణం మరొకటి ఉండదు."సరిహద్దు ప్రజలకు సైతం వైద్య దూరం!

కర్ణాటక సరిహద్దు ప్రాంతాలకు తాండూరు ఆసుపత్రి చాలా దగ్గరగా ఉండటం వల్ల పొరుగు రాష్ట్ర ప్రజలు కూడా ఇక్కడికే వస్తుంటారు. ఇప్పుడు ఈ ప్రాంతంలో ఉన్న వసతులను, సిబ్బందిని కొడంగల్‌కు మళ్లిస్తే.. ప్రమాద సమయాల్లో గోల్డెన్ అవర్ (అత్యవసర చికిత్స అందించాల్సిన కీలక సమయం) వృథా అయి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని వైద్య నిపుణులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. *ప్రజాప్రతినిధుల మౌనం .. తాండూరుకు శాపం! ఇంత పెద్ద ఎత్తున పారిశ్రామిక కార్మికుల, స్థానికుల ప్రయోజనాలు ముడిపడి ఉన్నా.. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు నోరు విప్పకపోవడం తాండూరుకు శాపంగా మారింది. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం తాండూరు పారిశ్రామిక ప్రాంత కార్మికుల రక్షణను పణంగా పెడుతున్నారనే విమర్శలు తీవ్రమవుతున్నాయి. తాండూరు జిల్లా ఆసుపత్రిని ఇక్కడే ఉంచి, పారిశ్రామిక ప్రాంత అవసరాలకు తగ్గట్టుగా దీనిని మరింత ఆధునీకరించాలని, లేనిపక్షంలో పరిశ్రమల బంద్, కార్మిక ఉద్యమాలు తప్పవని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి

# రైతు వేదికలలో విత్తన మేళా ప్రారంభోత్సవంలో పాల్గొన్న



**- ఎమ్మెల్యే విజయుడు**

వడ్డేపల్లి జూన్ 23
(వుదయం ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలలో విత్తన మేళా పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలంపూర్ శాసనసభ్యులు విజయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముక లాంటి వాళ్ళని కొనియాడారు. అదేవిధంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి అధిక దిగుబడి అందే విధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా రైతులకు సన్న వడ్లు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయలు, నానో యూరియా, నానో డీఏపీ మొదలైనవి అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వ్యవసాయ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా ప్రస్థానంలో ఇష్ట జూనియర్ కళాశాల మరో మైలురాయి.

సంగారెడ్డి, జూన్ 21:
వుదయం జిల్లా ప్రతి నిది.

పోటీ పరీక్షల ప్రపంచంలో ప్రతిభ, క్రమశిక్షణ, నాణ్యమైన శిక్షణ కలిస్తేనే విజయాలు సాధ్యమవుతాయి. ఆ సూత్రాన్నే ఆచరణలో చూపిస్తూ సంగారెడ్డి పట్టణంలోని ప్రగతి నగర్‌లో ఉన్న ఇష్ట జూనియర్ కళాశాల మరోసారి తన ప్రత్యేకతను నిరూపించింది. 2026 ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి సంస్థకు గర్వ కారణంగా నిలిచారు.దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పోటీ పడే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో జి.సాయి వెంకట్ ఆల్ ఇండియా ర్యాంక్ (AIR) 67 సాధించడం విశేషం. అదే విధంగా జి. అక్షయ AIR 717తో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఎన్. ఉమా లోకేష్ AIR 3172, ఎం. సాత్విక్ AIR 3382 ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. జేఈఈ మెయిన్స్‌లో ఎన్. సాయి భార్గవ్ AIR 1588, పి. సిద్ధార్థ AIR 6095 సాధించడం సంస్థ శిక్షణా ప్రమాణాలను ప్రతిబింబిస్తోంది.ఫలితాల వెనుక నాణ్యమైన విద్యా విధానంఈ విజయాలు ఒక్కరోజులో సాధించినవి కావు. విద్యార్థుల నిరంతర కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల నిబద్ధత, సంస్థ అమలు చేస్తున్న ప్రణాళికాబద్ధమైన విద్యా విధానం కలిసి ఈ ఫలితాలకు బాటలు వేసాయి. ఐఐటీ, నీట్, ఎంసెట్ వంటి జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తూ విద్యార్థులలో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంపై కళాశాల ప్రత్యేక దృష్టి సారిస్తోంది.నిరంతర పరీక్షలు, సందేహ నివృత్తి తరగతులు, విశ్లేషణాత్మక ఆలోచన, సమయ నిర్వహణ, సమస్యల పరిష్కార సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని చెప్పారు. తన విద్యా ప్రమాణాలను చాటుకుంది. నాణ్యమైన బోధన, ఫలితాలపై దృష్టి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబాటు వంటి అంశాలతో ఈ సంస్థ సంగారెడ్డి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర విద్యారంగంలో కూడా ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. తాజా ఫలితాలు కళాశాల విద్యా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలవడంతో పాటు, భవిష్యత్తులో మరిన్ని విజయాలకు బాటలు వేస్తున్నాయని విద్యావర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

# సేవా స్ఫూర్తితో సాగిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు**
**రక్తదాన శిబిరానికి విశేష స్పందన**

నాగర్ కర్నూల్, జూన్ 23
(వుదయం బ్యూరో):





జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలకు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తన కుమారుడు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి కేక్ తినిపించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడి వాతావరణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి భారీ కేక్‌ను కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. పలువురు అభిమానులు స్వీట్లు, కేకులు తినిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకోగా, యువత పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.
అలాగే వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వ్యాపార మరియు వర్తక సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ప్రేమ, అభిమానం తనకు ఎంతో బలాన్నిస్తోందన్నారు. ప్రజలకు సేవ చేయడమే తనకు లభించిన అతిపెద్ద వరమని, వారి ఆశీర్వాదాలతో మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే మహోన్నత సేవలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని పాల్గొన్న వారు తెలిపారు. రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించగా, పెద్ద సంఖ్యలో యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొత్తంగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ప్రజల సందడి, అభిమానుల హర్షధ్వానాలు, సేవా కార్యక్రమాలతో అట్టహాసంగా నిర్వహించబడి విజయవంతమయ్యాయి. ప్రజలతో మమేకమైన ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యేకు లభిస్తున్న ఆదరణ మరోసారి ఈ వేడుకల ద్వారా స్పష్టమైందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి.

**వ్యక్తిగత పరిశుభ్రత తోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం**
**మహిళల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం**
**మొక్కలు నాటాలి హరిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి.**
**అనంతారం సర్పంచ్ తౌటి శ్రీలత సీసీ కొమురయ్య.**

**పర్వతగిరి జూన్ 23 ( వుదయం ప్రతినిధి ) :** మహిళల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి హరిత గ్రామాలుగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని స్థానిక సర్పంచ్ తౌటి శ్రీలత, సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి గోలి కొమురయ్య లు అన్నారు. మంగళవారం మండలంలోని అనంతారం గ్రామంలో సరస్వతీ గ్రామైక్య సంఘం నెలసరి సమావేశంలో గొర్రె సుకన్య అధ్యక్షతనలో మహిళా రక్షణ చట్టాలు, వ్యక్తిగత పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ, గృహహింస వన మహోత్సవం మొదలగు అంశాల పైన నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని మహిళలు, బాలల సంరక్షణ కోసం టోల్ ఫ్రీ నెంబర్లను 100, 1098, 181 వినియోగించుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పర్యావరణ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంతేకాకుండా గ్రామైక్య సంఘాల ద్వారా ప్రభుత్వం మహిళా ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న మహిళా శక్తి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ముందుగా మొదటిసారిగా సమావేశానికి హాజరైన స్థానిక సర్పంచ్ తౌటీ శ్రీలతను, ఇటీవల బాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి అనిత నాతో పాటు ఎంపీవో శేషాంజనేయులు లను గ్రామైక్య సంఘాల ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మాజీ మండల సమైక్య అధ్యక్షురాలు నాగమణి, సిసి కొమరయ్య కార్యదర్శి అనిత ఏఎన్ఎం రజిత వివో ప్రతినిధులు సుకన్య, సరోజన పద్మ, శిరీష, రేణుక వివో ఏ మేకిరి రాజేశ్వరి ఆశ వర్కర్లు మహిళా సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

***ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలన.***
***ఈనెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.***
***డిఎంహెచ్ఓ సాంబశివరావు.***

ఖానాపురం, జూన్ 23 (వుదయం ప్రతినిధి):వర్షాకాలం ప్రారంభం అవుతున్న సందర్భంగా మండల ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు మండల ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రంలో అమలుకుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాల పనితీరును పరిశీలించి ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సబ్ సెంటర్లలో అమలవుతున్న గర్భిణి స్త్రీల నమోదు మాతా శిశు సంరక్షణ వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో వేయాలని వైద్య సిబ్బందికి తెలుపుతూ,జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలుపరచాలని వైద్య సిబ్బందికి తెలుపుతూ, సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ, ఈనెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని మరియు జూలై 13 న నిర్వహించే డి వార్మింగ్ డే ప్రోగ్రాంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ జ్యోతి, పల్లె డాక్టర్లు డాక్టర్ కల్పన, డాక్టర్ సునీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సయ్యద్ జమీరుద్దీన్, సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, సబిత ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఏఎన్ఎంలు స్వరూప, వరోషిణి, విజయరాణి,మోక్ష మేరీ,రమాదేవి, జ్యోతి, ప్రతిభ, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన సన్న వరి ధాన్యాన్ని రైతులు సాగు చేయాలి

**ప్రభుత్వం ప్రకటించే ఏడు రకాల సన్నధాన్యానికి బోనస్.**
**ప్రభుత్వం ప్రకటించిన సన్న వరి ధాన్యం విత్తనమేల ప్రారంభం.**
**నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.**



ఖానాపురం. జూన్ 23 (వుదయం ప్రతినిధి):ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులు ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాల సన్న వరి ధాన్యాన్ని ఎంపిక చేసుకొని సాగు చేసుకుంటే ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్ వస్తుందని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మండల రైతులకు తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాల్గొని విత్తన మేళా కార్యక్రమును డివిజన్ ఆత్మ అధ్యక్షుడు యడ్ల బిక్షంరెడ్డితో కలిసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విత్తనమేలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం రైతు వేదికల ద్వారా సంబంధిత డీలర్ల ద్వారా రైతులకు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్, ఏఈవోలు ఆశాదీప్, అంకుశలి, విత్తన డీలర్ కన్నె శ్రీనివాస్, రైతులు కందుల సాంబయ్య, శాగంటి వెంకటేశ్వర్లు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బంద్ డ్రామా వద్దు విద్యార్థుల సమస్యల పరిష్కారం బంద్‌లతో రాదు

డ్రామాలు కాదు సమస్యల పరిష్కారం కావాలి



మహాదేవపూర్ జూన్ 23(వుదయం ప్రతినిధి)పాఠశాలల బంద్ డ్రామా వద్దు విద్యార్థుల సమస్యల పరిష్కారం బంద్‌లతో రాదు అని డ్రామాలు కాదు సమస్యల పరిష్కారం కావాలి అని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహాదేవపూర్ 6వ వార్డు సభ్యుడు మహమ్మద్ నయీముద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఓ విద్యార్థి సంఘం జూన్ 23న పాఠశాల బంద్ చేయించడం ఒక రాజకీయ స్టంట్ మాత్రమే అని విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే దొంగ ఏడుపు ఆ సంఘం మానుకోవాలని తెలిపారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, మౌలిక వసతులు, టీచర్ పోస్టుల భర్తీ, ఫీజు దోపిడీ అరికట్టడం, అనుమతి లేని పాఠశాలలపై అంటూ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు 10 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ విద్యార్థి సంఘానికి కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్నప్పటికి ఎందుకు బలోపేతం చేయలేదు అని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం క్లాస్‌రూమ్‌లు, డిజిటల్ ల్యాబ్‌లు కడుతుంటే బంద్ డ్రామా ఎందుకు అని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం విద్యా బడ్జెట్ కోతలు పెట్టిందని ఎన్ ఈ పి పేరుతో ప్రైవేటీకరణ చేస్తుందనే విషయాలపై ఆ సంఘం నోరు మూసుకుంది ఎందుకో జవాబు చెప్పాలని అన్నారు ఈరోజు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మన ఊరు బడులకు కొత్త రూపు ఇస్తుంటే విమర్శిస్తారా? అని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రంలో లక్షల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి అని కేంద్రీయ విద్యాలయాల్లోనే సరిపడా స్టాఫ్ లేదని ఆ విద్యార్థి సంఘం ఎప్పుడైనా ఢిల్లీలో ధర్నా చేసిందా జవాబు చెప్పాలంటూ తెలంగాణలో మాత్రం పాఠశాలలు బంధు అంటూ విద్యార్థుల విద్యకు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపించారు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల ఫీజులు పెంచింది ఎవరో ప్రజలకు తెలుసు అని కేంద్ర ప్రభుత్వ మద్దతుతో పెరిగిన కార్పొరేట్ విద్యా వ్యాపారం దాన్ని నిలదీయకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడగడం అన్యాయం అన్నారు నిజమైన పరిష్కారం కావాలి, బంద్ డ్రామా వద్దు అని విద్యార్థి సమస్యల పరిష్కారం బంద్‌లతో రాదు అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తేనే వస్తుంది ఆ దమ్ము ఆ విద్యార్థి సంఘానికి ఉందా అని ప్రశ్నించారు యువజన కాంగ్రెస్ విద్యార్థులతో కలిసి నిలబడుతుందని పుస్తకాలు,

టీచర్లు, మౌలిక వసతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తుందని బంద్ పేరుతో విద్యార్థుల చదువును ఆపే కుట్రలను తిప్పికొడుతుందని తెలిపారు.

# బాలవికాస ఆధ్వర్యంలో అంతర్జాతీయ వితంతుల దినోత్సవం




హసన్ పర్తి జూన్23 (వుదయం ప్రతినిధి):హసన్ పర్తి మండల పరిధిలోని చింతగట్టు లో మంగళ వారం బాలవికాస సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వితంతుల దినోత్సవం నిర్వహించారు. అనంతరం బాలవికాస కోఆర్డినేటర్ అలువాల శోభ మాట్లాడుతూ పురాణ కాలంలో భర్త చనిపోతే భార్యను కూడా సతి దహనం చేసేవారనీ, ఆ రోజుల్లో మూడ ఆచారాలతో, మూఢనమ్మకాలతో బ్రతికున్న వారిని ఇబ్బంది పెట్టేవారనీ, ఈ ఆచారాలను మంట కలపాలనే ఉద్దేశంతో రాజా రామ్మోహన్ రాయ్ భర్త చనిపోయిన వితంతుల పక్షాన ఎన్నో అవగాహన కార్యక్రమాలు గ్రామ, గ్రామాన తిరిగి భర్త చనిపోయినంత మాత్రాన భార్యను వితంతువును చేయడం మూఢాచారమని ఇలా చేయాలని భగవద్గీతలో గాని, బైబుల్లో గాని, కురాన్ లో గాని, ఏ గ్రంథంలో కూడా లేదని వితంతువు అంటే పుణ్య స్త్రీతో సమానమని తెలియజేశారు. అప్పటి నుండి నేటి వరకు మన బాలవికాస సాంఘిక సేవ సంస్థ వ్యవస్థాపకురాలు బాలమ్మ హిందూ మతం నుండి పండితులను, క్రైస్తవ మతంలో నుండి ఫాదర్స్ ను, కురాన్ మతం నుండి మత పెద్దలను అందరిని పిలిచి మీ గ్రంథాలలో ఎక్కడన్నా భర్త చనిపోతే స్త్రీని వితంతు రూపంలో బొట్టు పువ్వులు గాజులు తెల్లచీర కట్టుకోవాలని ఉందా అదేవిధంగా ఈ వితంతువు పుణ్య కార్యక్రమాలు చేయకూడదని రాసి ఉందా అని వారిని అడిగినప్పుడు, వారు ఒకే ఒక మాట చెప్పారు. ఏ మతమైనా దైవాన్ని అనుసరించి దైవ మార్గంలో నడవాలని చెపుతుంది తప్ప ఇలాంటి మూఢాచారాలకు మూఢనమ్మకాలకు చోటు లేదని చెప్పారు. అప్పటి నుండి మన బాలవికాస ఆధ్వర్యంలో భర్త చనిపోయిన స్త్రీలను ప్రోత్సహిస్తూ బాలమ్మ కానుకగా వారికి బొట్టు పువ్వులు గాజులు చీర ఇస్తూ పుట్టింటి గౌరవాన్ని కల్పిస్తూ కాపాడుకుంటూ వస్తున్నది. తల్లి నుండి జన్మించినప్పుడు ఆ స్త్రీకి తన హక్కుగా భగవంతుడు బొట్టు పూలు గాజులు స్త్రీకి తన ఆస్తిగా ఇచ్చాడు. దానిని మనం మూఢాచారాలతో భర్త చనిపోయిన స్త్రీని వితంతువును చేసి భగవంతుడు ఇచ్చినవన్నీ వేరు చేస్తున్నాం కనుక సమాజంలో వితంతువు కూడా మనిషే వారిని కూడా గౌరవిద్దాం వారిని కూడా అన్ని శుభ కార్యక్రమాలకు పిలుచుకుందాం అని తెలియజేశారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ నినాదాలతో ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలవికాస మహిళా గ్రూప్ లీడర్లు, కన్నం లలిత, రాజారపు పద్మ, నమిండ్ల రాణి, నదునూరి సంపూర్ణ లత, బాలవికాస కోఆర్డినేటర్లు బరిగెల రమ, అలువాల శోభ, పుల్ల పద్మ, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రూ.73.82 లక్షలు



ధర్మపురి,జూన్2(వుదయం ప్రతినిధి):ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపును ఘనంగా నిర్వహించారు. 105 రోజుల హుండీ ఆదాయం లెక్కించగా మొత్తం రూ. 73లక్షల 82వేల 239 ఆదాయం వచ్చినవని ఆలయ ఈఓ శ్రీనివాస్ వెల్లడించారు. 38 గ్రాముల మిశ్రమ బంగారం,4 కిలోల 500 గ్రాముల మిశ్రమ వెండితో,22 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కరీంనగర్ సహాయ కమిష నర్ నాయిని సుప్రియ,ఉప ప్రధాన అర్చకులు శ్రీ నేరళ్ల శ్రీనివాసా చార్యులు,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,మాజీ దేవస్థాన ధర్మకర్త శ్రీ గునిశెట్టి రవీందర్, తిరుమల సేవా గ్రూప్ ఇంచార్జ్ శ్రీ రవీందర్, సభ్యులు, శ్రీవల్లి గ్రూప్ పెద్దపల్లి, మమతారెడ్డి గ్రూప్ కరీంనగర్ ప్రతినిధులు,ధర్మపురి,లక్ష్మీపేట ప్రాంతాలకు చెందిన సేవకులు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్,సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది, దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ




ధర్మపురి,జూన్ 23(వుదయం ప్రతినిధి):లక్ష్మీ నరసింహ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మధు మహాదేవ్ లక్ష్మణ్ ద్వితీయ కుమారుడు సుదీప్ సౌ జన్యల వివాహ వార్షికోత్సవాన్ని, అలాగే వారి మనుమరాలు సియారా జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ వేడుకల సందర్భంగా ధర్మపురి పట్టణానికి చెందిన మెట్పల్లి సుజాత కుటుంబానికి సంస్థ తరపున 12వార్డ్ కౌన్సిలర్ సంగి.ఆనంద్ చేతు లమీదుగా ఉచి తంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ జీవితంలోని ఇలాంటి శుభకార్యాలను ఆడంబరాలకు పో కుండా, పేద కుటుంబాలకు సాయం చేస్తూ జరుపుకోవడంఅభినందనీయ మన్నారు. నిరుపేద కుటుంబానికి ఆసరాగా నిలిచిన మధు మహాదే వ్ కుటుంబ సభ్యులకు ఈ సంద ర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు మరి యు ఉదయపూర్వక ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో సంస్థ సభ్యులు,స్థానికు లు పాల్గొన్నారు

# కూలీలకు అండగా సర్పంచ్

- పని ప్రదేశంలోనే ఘనంగా భోజ నాలు
- హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ దినేష్
- సర్పంచ్ కాసారపు బాలగౌడ్ మానవత్వం



ధర్మపురి జూన్23(వుదయం ప్రతినిధి):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సంక్షేమాన్ని కాంక్షిస్తూ సర్పంచ్ కాసారపు బాలగౌడ్ మానవ త్వాన్ని చాటుకున్నారు. మండు తున్న ఎండలను సైతం లెక్కచే యకుండా గ్రామాభివృద్ధి కోసం శ్రమిస్తున్న కూలీల కోసం ఆయన ప్రత్యేక భోజన వసతి ఏర్పాటు చేశారు. పని ప్రదేశంలోనే కూలీ లందరికీ సర్పంచ్ స్వహస్తాలతో భోజనాలను వడ్డించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ దినేష్ హాజరయ్యా రు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడు తూ గ్రామంలో మౌలిక వసతుల కల్ప నకు,చెరువుల పునరుద్ధరణకు కూలీ లు పడుతున్న శ్రమ అమూ ల్యమైనద న్నారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా కూలీలు అనారోగ్యానికి గురికాకుండా ఉ ండేందుకే ఈ చిన్న సాయం చేశా మని, రానున్న రోజుల్లో పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ వంటి అన్ని వసతులు కల్పి స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ కాసారపు కొము రయ్య,పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు పాదం శంకర్, బోనకం టి రాకేష్,వేముల లత,చక్రాల శ్రీనివాస్, రజిత,ప్రసన్న,క్షేత్ర సహాయకులు జం జూర అశోక్, పురంశెట్టి మల్లే శం,తోట్ల రాజన్న,మాడిశెట్టి లక్ష్మ ణ్,పాదం శేఖర్,పని పర్యవేక్ష కులు,కూలీలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణంలో గౌరవ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ విస్తృత పర్యటన




పెద్దపల్లి జూన్ 23 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లి పట్టణంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా పలు ఓపెన్ ప్లాట్లు జలమయం కావడం, డ్రెయిన్లు బ్లాక్ అయి మురుగునీరు రోడ్డుపైకి చేరిన నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ ఆకుల వెంకటేష్ గారు తక్షణ చర్యలు చేపట్టారు. మంగళవారం ఉదయం ఆయన పట్టణంలోని 11వ, 18వ మరియు 30వ వార్డులలో దాదాపు రెండు గంటల పాటు విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను స్వయంగా గుర్తించి, మున్సిపల్ సిబ్బంది సహకారంతో అక్కడికక్కడే వాటిని పరిష్కరించారు.

ఈ సందర్భంగా గౌరవ మున్సిపల్ కమిషనర్ గారు మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు,పట్టణంలోని ఓపెన్ ప్లాట్ల యజమానులు తమ స్థలాలను క్రమం తప్పకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేనిచో మున్సిపల్ ఆక్ట్ 2019 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు డ్రెయిన్లలో చెత్తాచెదారం వేయడం వల్లనే నీరు బ్లాక్ అయి ఇళ్లలోకి ప్రవేశిస్తుందన్నారు. ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించి కాలువల్లో చెత్త వేయడం ఆపాలని కోరారు, రాబోయే వర్షాకాల దృష్ట్యా దోమలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా అంటువ్యాధులను నివారించవచ్చని సూచించారు. పట్టణ పారిశుధ్యంకు సంబంధించి వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు

ఈ పర్యటన కార్యక్రమంలో గౌరవ కౌన్సిలర్లు మక్సూద బేగం, హీనా- ఆదిల్ ఖాన్,నాయకులు శంషీర్ లతో పాటు జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, వార్డు ఆఫీసర్లు ,సాగర్, వసీం, చరణ్, సమీర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాజు, జవాన్లు వేణు, అనిల్, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

హసన్‌పర్తి జూన్23 (వుదయం ప్రతినిధి): హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధుడు తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. జీడబ్ల్యూఎంసీ రెండవ డివిజన్‌వంగపహాడ్ కు చెందిన వ్యవసాయదారుడైన మద్దెల చిన్న రవీందర్ (60)గా గుర్తించారు. హసన్ పర్తి పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. చిన్న రవీందర్ వ్యక్తిగత పని నిమిత్తం మోటార్ వెహికల్ పై వంగపాహడ్ నుండి హసన్‌పర్తి వైపు బయలుదేరారు. వంగపహాడ్ సమీపంలోని ఓఆర్ఆర్ క్రాస్ రోడ్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా, ములుగు వైపు నుండి హైదరాబాద్ వైపు అతివేగంగా, అజాగ్రత్తగా దూసుకొచ్చిన మరొక హీరో స్ప్లెండర్ బైక్ వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చిన్న రవీందర్ తలకు తీవ్రమైన, బలమైన గాయాలయ్యాయని అన్నారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, బంధువులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం హన్మకొండలోని ఎస్ఎస్ఆర్ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన బైక్ నడిపిన వ్యక్తి మడికొండ గ్రామానికి చెందిన విద్యార్థి ఒగ్గు జగదీష్ (22)గా గుర్తించామని అన్నారు. మృతుడి కుమారుడు మద్దెల రాకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు జిల్లా పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు

**– జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్**

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి )కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పలు పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ తెలిపారు.డ్రగ్స్ వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ జీవితం, విద్య, ఉపాధి, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని, మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు నేరాల వైపు మళ్లే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు.



కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్సై ఆధ్వర్యంలో ఏకలవ్య మోడల్ స్కూల్‌లో సుమారు 150 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. దహెగాం పోలీస్ స్టేషన్ ఎస్సై ఆధ్వర్యంలో సుమారు 300 మంది విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం దహెగాం సెంటర్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. బెజ్జూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై జడ్పీహెచ్ఎస్ బెజ్జూర్‌లో 100 మంది విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై కేతిని గ్రామ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో 80 మంది విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో లింగాపూర్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్సైతో పాటు తహసీల్దార్ ఆధ్వర్యంలో రైతు వేదిక, లింగాపూర్‌లో సుమారు 150 మంది గ్రామస్తులకు మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు, వాటి నివారణపై అవగాహన కల్పించారు. తిర్యాణి పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో 120 మంది విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్ ఎస్సై టీజీ మోడల్ స్కూల్‌లో 120 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. కెరమెరి పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్సైలు సంఘ్వి గ్రామంలో 100 మంది గ్రామస్తులతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల కొనుగోలు, విక్రయం, రవాణా, నిల్వ, వినియోగం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్–112కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.జిల్లాను పూర్తిస్థాయి డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగిస్తుందని ఎస్పీ తెలిపారు.

# కొత్తగూడెం ఏరియాలో కార్మిక సమస్యలపై స్ట్రక్చర్ కమిటీ సమావేశం

**పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన ఐఎన్టియుసి నాయకులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 23 (వుదయం ప్రతినిధి )సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఐఎన్టియుసి నాయకులు పాల్గొని కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారు.



యాక్టింగ్ జీఎం ఎం.వి. నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, స్ట్రక్చర్ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని వివిధ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

కార్మికుల కుటుంబ సభ్యుల వివరాల్లో డేటా ఎంట్రీలో చోటుచేసుకున్న పొరపాట్లను సరిదిద్దాలని, ప్రతి కార్మికునికి వేతన స్లిప్పులు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఐఎన్టియుసి ప్రతినిధులు కోరారు. ఏరియా వర్క్‌షాప్‌లో ఈఓటీలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మేరకు మ్యాన్‌పవర్ పెంచాలని, స్టోర్స్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ పోస్టును భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. జీఎం కార్యాలయంలో భద్రతా ఏర్పాట్లను మెరుగుపరచడంతో పాటు మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక వాష్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలని, కార్యాలయంలో క్యాంటీన్‌ను వెంటనే ప్రారంభించాలని కోరారు. సీఆర్ క్లబ్ గిఫ్టులను పంపిణీ చేయాలని, రామవరం కమ్యూనిటీ హాల్‌లో ఎయిర్ కండీషనర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ మైదానంలో వాకింగ్ ట్రాక్, రన్నింగ్ ట్రాక్‌తో పాటు వాహనాల పార్కింగ్‌కు తగిన స్థలం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్‌సీహెచ్‌పీలో దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించేందుకు రోడ్లపై క్రమం తప్పకుండా నీటి పిచికారీ చేపట్టాలని, ఉద్యోగులు, డీఎల్ఆర్ కార్మికులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. వీకే కోల్ మైన్స్‌లో మ్యాన్‌పవర్ పెంపుతో పాటు ఎలక్ట్రికల్, మెకానికల్ ఫోర్‌మెన్‌లు, టెక్నీషియన్ల నియామకాలను వేగవంతం చేయాలని, పీవీకే మైన్స్‌లో ఆదివారాల్లో కూడా మ్యాన్‌రైడింగ్ సౌకర్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. అలాగే రుద్రంపూర్ ప్రాంతంలోని కొన్ని ప్రాంతాల్లో సివిల్ విభాగానికి సంబంధించిన గోడల నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించి అవసరమైన చోట డైవర్షన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఐఎన్టియుసి నాయకులు ప్రస్తావించిన సమస్యలపై యాక్టింగ్ జీఎం ఎం.వి. నరసింహారావు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి దశలవారీగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అధికారులు, యూనియన్ నాయకులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



**ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు తన్నీరు, పువ్వాడ తదితర ప్రముఖులతో కలిసి అశ్వారావుపేటలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో**



ఖమ్మంవుదయం బ్యూరో జూన్ 23 కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది,ఎన్నికలు ఎప్పుడు వస్తాయా, కల్వకుంట్ల చంద్రశేఖర రావును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామంటూ ఎదురు చూస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీల్లో అధికారం చేపట్టాక ఏ ఒక్కటి కూడా అమలు చేయట్లేదని ఆయన దుయ్యబట్టారు.అన్నదాతలు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని,ఖరీఫ్ సీజన్ మొదలైనా కూడా యూరియా అందుబాటులో లేదని, విద్యుత్ సక్రమంగా సరఫరా కావడం లేదని ఎంపీ రవిచంద్ర విమర్శించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో మంగళవారం బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు,తాతా మధుసూదన్,మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు,తాటి వెంకటేశ్వర్లు,రేగా కాంతారావు తదితరులతో కలిసి పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలకులు అవలంభిస్తున్న తప్పుడు విధానాలను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు.ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని స్థానాలతో పాటు రాష్ట్రంలోని అత్యధిక సీట్లల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం, కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.ఈ సమ్మేళనంలో పార్టీ నాయకులు లింగాల కమల్ రాజ్, ఎర్రోళ్ల శ్రీనివాస్,ఉప్పల వెంకటరమణ,దిండిగల రాజేందర్,ఏనుగుల రాకేష్ రెడ్డి,మానే రామకృష్ణ, రాంప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.వందలాది మంది బీఆర్ఎస్ శ్రేణులు గులాబీ కండువాలు ధరించి సమావేశానికి హాజరయ్యారు.

# సత్తుపల్లి సింగరేణి జిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం

సత్తుపల్లి జూన్ 23 ( వుదయం ప్రతినిధి ) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ( ఎసిసీఎల్ ) సత్తుపల్లి ఏరియాలో డైరెక్టర్ (పిడపి) శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు మరియు సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, అన్ని విభాగాల హెచ్ఓడీలు హెచ్వోడీస్ మరియు అధికారుల భాగస్వామ్యంతో ఒక ప్రత్యేక ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల సంస్థపై వస్తున్న దూరం అని కొట్టిపారేశారు. సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో 85 శాతం రైల్వే ద్వారా, 15 శాతం రోడ్డు మార్గం ద్వారా సరఫరా అవుతుండగా, ప్రతి దశలోనూ అత్యంత పటిష్టమైన డిజిటల్ పర్యవేక్షణ అమల్లో ఉందని స్పష్టం చేశారు. రోడ్డు రవాణాలో ఎస్ ఎ పి ఆధారిత కేటాయింపులు, ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జ్ బరువు నమోదు, కంప్యూటర్ జనరేటెడ్ వే-బిల్స్, మరియు జిపిఎస్ / జిపిఆర్ఎస్ జియోఫెన్సింగ్ సాంకేతికత ద్వారా వాహనాల కదలికలను రియల్ టైమ్‌లో నిఘా ఉంచుతున్నామని వివరించారు. వీటికి తోడు గనులు, సిహెచ్ పి లు, గేట్ల వద్ద ఆర్ ఎఫ్ ఐ




డి బూమ్ బ్యారియర్లు, 24 గంటలు పనిచేసే సీసీటీవీ కెమెరాలు, మరియు ' కోల్ నెట్ ' డిజిటల్ వ్యవస్థ ద్వారా లోడింగ్-అన్లోడింగ్ బరువులను సరిపోల్చుతూ పారదర్శకతను కాపాడుతున్నామని, రైలు రవాణా కూడా పూర్తిగా ఎస్ఏపీ ఆధారంగా పర్యవేక్షించబడుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో చెకోపోస్టులు, హోలోగ్రామ్ చలానాలు, సింగరేణి సెక్యూరిటీ గస్తీ మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ల ఆకస్మిక తనిఖీల వంటి బహుళస్థాయి రక్షణ వ్యవస్థలు ఉన్నందున, ప్రతి టన్ను బొగ్గు అత్యాధునిక సాంకేతికత మరియు భద్రతా నిఘాలోనే రవాణా అవుతుందని, బొగ్గు చోరీ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని యాజమాన్యం అధికారికంగా స్పష్టం చేసిందన్నారు.

# శిథిలావస్థలో గౌతంపూర్ వ్యాయామశాల.. పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి

**జీఎం నర్సింహారావుకు ఐఎన్టీయూసీ నాయకుల వినతి**
**సానుకూలంగా స్పందించిన కొత్తగూడెం ఏరియా జీఎం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 23 (వుదయం ప్రతినిధి)సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని గౌతంపూర్ కాలనీలో శిథిలావస్థకు చేరుకున్న వ్యాయామశాలను తక్షణమే పునరుద్ధరించి, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం కొత్తగూడెం ఏరియా ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ నర్సింహారావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గౌతంపూర్ కాలనీలోని వ్యాయామశాల ప్రారంభమై దాదాపు 30 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. వ్యాయామశాల పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడుతూ ఉండటంతో వ్యాయామం చేసే యువకులు, సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా వ్యాయామశాలలో ఉన్న పరికరాలు కూడా పూర్తిగా పాతబడిపోయి వినియోగానికి అనుకూలంగా లేకపోవడంతో వాటిని తొలగించి నూతన ఆధునిక జిమ్ పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు. వ్యాయామశాల భవనాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించి కాలనీ వాసులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై స్పందించిన జీఎం నర్సింహారావు సమస్యను పరిశీలించి వ్యాయామశాల పునర్నిర్మాణం, ఆధునికీకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంరక్షణ కేంద్రంలో విత్తన మేళా పంటల సాగుపై అవగాహన సదస్సు

నల్లగొండ టౌన్ జూన్ 23 ( వుదయం ప్రతినిధి ): నల్గొండ పట్టణ కేంద్రంలోరైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు సాధించాలని మేయర్ బుర్ర చైతన్య శ్రీనివాస్ అన్నారు. రైతు సంరక్షణ కేంద్రంలో నిర్వహించిన విత్తన మేళా -- పంటల సాగుపై అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ సభాధ్యక్షత వహించగా, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అనంతరెడ్డి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. రైతులకు పంటల ఎంపిక, పంట మార్పిడి, నాణ్యమైన విత్తనాల వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, ఎరువుల సమతుల్య వినియోగం, ఆధునిక సాగు పద్ధతులపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ బుర్ర చైతన్య శ్రీనివాస్ మాట్లాడుతూ, ఒకే పంటను పదేపదే సాగు చేయడం వల్ల నేల సారవంతత తగ్గిపోతుందని, పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగుపడి రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని తెలిపారు. రైతులు మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.




అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, ధృవీకరించిన విత్తనాల వినియోగం ద్వారా రైతులు మెరుగైన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అనంతరెడ్డి మాట్లాడుతూ ఉద్యాన పంటల సాగు రైతులకు అదనపు ఆదాయ మార్గంగా నిలుస్తుందని వివరించారు.

విత్తన మేళాలో వివిధ రకాల నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ సాంకేతిక పరికరాలు, పంటల సంరక్షణకు సంబంధించిన ప్రదర్శనలు ఏర్పాటు చేసి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం అసిస్టెంట్ డైరెక్టర్ గిరి ప్రసాద్, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అనంతరెడ్డి, రెండవ డివిజన్ కార్పొరేటర్ పెరిక యాదయ్య, పి.ఎస్.ఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, మూడవ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి అశోక్ చంద్ర, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు కేంద్రం బాధ్యత వహించాలి: డీసీసీ డిమాండ్



నల్గొండ జూన్ 23 ( వుదయం ప్రతినిధి):నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకేజీలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిమాండ్ చేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టమైన ప్రకటన చేయాలని కోరింది.రాజస్థాన్‌లోని కోటలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రారంభించిన 'చాత్రోంకి గూంజ్' ఉద్యమానికి నల్గొండ డీసీసీ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. విద్యార్థులు, యువత, వారి కుటుంబాలకు భరోసా కల్పించే ఈ ఉద్యమానికి పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చింది.నీట్ పరీక్షల రద్దు, ప్రశ్నపత్రాల లీకేజీల కారణంగా లక్షలాది విద్యార్థులు, వారి కుటుంబాలు నష్టపోయాయని నాయకులు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం, ఉద్యోగ నియామకాలలో జాప్యం, నిరుద్యోగం వంటి అంశాలు యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో సంబంధం ఉన్న నీట్, జేఈఈ, ఎస్ఎస్‌సీ, యూపీఎస్‌సీ, ఆర్ఆర్‌బీ వంటి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించి, పరీక్షల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్, ఏళ్ల రవీందర్ రెడ్డి, పగిళ్ల రాజు, చర్లపెల్లి గౌతమ్, వేముల గోపీనాథ్, బట్టు జంగయ్య, ఎండి అజీజ్, చింత ధనుంజయ్, జమ్మూ అశోక్, ఆకటి సైదులు, ఎండి అమన్ తదితరులు పాల్గొన్నారు.

# విబి జీ రాం జీ పథకాన్ని రద్దు చేయాలి

**-మోడీది పేదల వ్యతిరేక ప్రభుత్వం**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**
**-వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్న**



ఖమ్మంవుదయంబ్యూరో జూన్ 23: వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గర్ అండ్ అజీవిక మిషన్ (విబిజి రాంజీ) పథకం గ్రామీణ పేదల ఉపాధిని దెబ్బతీసేవిధంగా రూపొందించారని ఈ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. గతంలో ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సవరించి నూతనంగా పలు నిబంధనలను చేర్చారని ఈ నిబంధనలతో ఉపాధి కరువవుతుందని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం భారతీయ కేత్ మద్దూర్ యూనియన్ పిలుపు -మేరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని దాని స్థానంలో తిరిగి -మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, పని దినాలను పెంచాలని, దినసరి కూలీ రూ.700 గిట్టుబాటు అయ్యేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. "ఆందోళనకారులను ఉద్దేశించి సురేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వమని పేదలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయకపోగా ఉన్న పథకాలకు తూట్లు పొడుస్తుందన్నారు. గ్రామీణ పేదలను ఇబ్బంది పెట్టే రీతిగా నిబంధనలు రూపొందించి నూతన పథకాన్ని జూలై ఒకటి నుంచి అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. రెండుసార్లు ఫోటో తీసే పద్దతిని తక్షణం రద్దు చేయాలని, గతంలో ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథాతదంగా అమలు చేయాలన్నారు. గతంలో కేంద్రం 90 శాతం భరిస్తే రాష్ట్రాలు పది శాతం భరించేవని ఇప్పుడు రాష్ట్రాల వాటా 40 శాతానికి పెంచి కేంద్రం భారాన్ని రాష్ట్రాలపై మోపుతుందని ఆరోపించారు. డీజిల్, గ్యాస్, పెట్రో ధరలను పెంచడం ద్వారా నిత్యావసర వస్తువుల -ధరలు పెరిగి సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సైతం వైఫల్యం చెందిందని, కొత్త పింఛన్లు జూన్ రెండు నుంచి ఇస్తామని చెప్పిన ఇంత వరకు ఆ ఊసు లేదని సురేష్ తెలిపారు. నెలకు రూ.2,500 మహిళలకు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని పింఛన్ల పెంపు జరగలేదని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల -బీమా సరైన రీతిలో అమలు కాలేదని సురేష్ తెలిపారు. పేదల గుడిసెల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా -వ్యవహరిస్తుందని దశాబ్దాల పాటు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటున్న వారి పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తూ అమానుష చర్యలకు పాల్పడుతుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జాతీయ ఉపాధి హామీ పరిరక్షణ కోసం -పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కర్ణకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, -ఆదినారాయణ, మిడికంటి చిన్నవెంకటరెడ్డి, ఏనుగు గాంధీ, యంగళ ఆనందరావు, ప్రజా సంఘాల నాయకులు తాటి నిర్మల, -పగిళ్ల వీరభద్రం, సత్యనారయణ, వీరబాబు, సుధాకర్, గోపాలరావు, మహేష్, ఈశ్వరమ్మ, రంజాన్బీ పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిమాండ్స్ కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్కు అందజేశారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

**సెల్‌ఫోన్ వినియోగం, రాష్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి -- రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి**

కోదాడ, జూన్ 22: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ ఉపయోగించడం, అతివేగం (రాష్ డ్రైవింగ్) చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ సమయంలో ఫోన్ మాట్లాడడం లేదా సందేశాలు చూడడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని అన్నారు. అందుకు ఇటీవల కాపుగల్లు క్రాస్ రోడ్డు వద్ద జరిగిన ద్విచక్రవాహన ప్రమాదమే ఉదాహరణ అన్నారు. ముఖ్యంగా యువత తమ ప్రాణ భద్రతతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా వెళ్లడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రాణనష్టానికి దారితీస్తాయని హెచ్చరించారు. "ఓ యువతా మేలుకో... నీకోసం, నీ కుటుంబం కోసం హెల్మెట్ ధరించు" అంటూ ప్రతి ప్రయాణాన్ని సురక్షితంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు.



# బుగ్గపాడు మెగా ఫుడ్ పార్కుపై వాస్తవాలు వెల్లడించాలంటూ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్



సత్తుపల్లి జూన్ 23 ( వుదయం ప్రతినిధి)బుగ్గపాడు మెగా ఫుడ్ పార్కుకు సంబంధించి టీజి ఐ ఐ సి వెల్లడించిన వివరాలు అస్పష్టంగా ఉన్నాయని, ఈ ప్రాజెక్టుపై ప్రజలకు, రైతులకు, మరియు యువతకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడంలో సంస్థ విఫలమైందని డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. ఇది రాజకీయ అంశం కాదని, జిల్లా భవిష్యత్తుకు సంబంధించిన బాధ్యతాయుతమైన అంశమని ఆయన పేర్కొన్నారు.?ప్రాజెక్టుకు సంబంధించిన కీలక గణాంకాలు మరియు వాస్తవాలు:?ప్రాజెక్టు పురోగతి: 2008లో ప్రకటించిన ఈ ప్రాజెక్టుకు 2016 ఫిబ్రవరి 5న కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఎం ఓ ఎఫ్ పి ఐ ఆమోదం తెలిపింది.

ఆర్థిక వివరాలు:?మొత్తం ప్రాజెక్టు వ్యయం ?109.59 కోట్లు.?కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన గ్రాంట్ ?49.79 కోట్లు కాగా, అందులో విడుదల చేసిన నిధులు ?28.49 కోట్లు.?2017 లోక్‌సభ అన్‌స్టార్డ్ ప్రశ్న నం. 3662 ప్రకారం, కేంద్రం ఈ ప్రాజెక్టుకు ?50 కోట్ల గ్రాంట్ మంజూరు చేసినట్లు స్పష్టమైంది.

?ఉపాధి గణాంకాలు: 2026 నాటి పార్లమెంట్ రికార్డుల ప్రకారం (లోక్‌సభ ప్రశ్న నం. 98, రాజ్యసభ ప్రశ్న నం. 3898), ఈ ఫుడ్ పార్కు ద్వారా కల్పించిన ఉపాధి సంఖ్య సున్నా (0)గా నమోదైంది.?పెట్టుబడుల ప్రకటన: 2025 డిసెంబర్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో, 'దీపక్ నెక్స్ జెన్ అక్వా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ ?615 కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు ప్రకటించింది.?ప్రజలు ఎదుర్కొంటున్న ప్రశ్నలు ఈ ప్రాజెక్టుకు సంబంధించి టిజి ఐఐసి కింది వివరాలు వెల్లడించాల్సి ఉందని డాక్టర్ రెడ్డి డిమాండ్ చేశారు: ?సంస్థ స్థాపన, భూమి కేటాయింపు మరియు ధర నిర్ణయం ఎప్పుడు జరిగింది??ఇప్పటివరకు ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయి మరియు ఎంతమంది రైతులకు లబ్ధి చేకూరింది??కేంద్ర నిధులు, విడుదలైన నిధులు, మరియు రాష్ట్ర వాటాకు సంబంధించిన పూర్తి వివరాలు ఏమిటి? ప్రభుత్వానికి డిమాండ్:ప్రాజెక్టు ప్రస్తుత స్థితిగతులపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని మరియు ముఖ్యమంత్రి ఈ అంశంపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి కోరారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సర్వం సిద్ధం!



చండూరు – మర్రిగూడ, జూన్ 23 (వుదయం): అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా, ఎలాంటి తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు ఎన్నికల సంఘం సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా మర్రిగూడ మండల కేంద్రంలో మంగళవారం బూత్ స్థాయి అధికారులు (దీూాలు), గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లతో (దీూాలు) ప్రత్యేక సంయుక్త శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మర్రిగూడ ఏఈఆర్‌ఓ, తహశీల్దార్, మాస్టర్ ట్రైనర్ వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి హాజరై, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ా×= 2026) కాలపట్టికను విడుదల చేసినట్లు ప్రకటించారు. జూన్ 25వ తేదీ నుంచి క్షేత్రస్థాయిలో ఓటర్ల గణన ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియ స్పష్టంగా, పారదర్శకంగా సాగడానికి దీూాలు, దీూాలు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ నెల 25.06.2026 నుండి 24.07.2026 వరకు బూత్ స్థాయి అధికారులు (దీూాలు) ప్రతి ఇంటిని సందర్శించి ప్రస్తుత ఓటర్లకు ఎన్యూమరేషన్ (గణన) ఫారాలను అందజేస్తారని తహశీల్దార్ వివరించారు. జాబితాలో ఇప్పటికే పేరు ఉన్న ఓటర్లు ఈ ఎన్యూమరేషన్ ఫారంలో తమతో పాటు, తమ కుటుంబ సభ్యుల వివరాలను స్పష్టంగా పూరించి తిరిగి దీూాలకు అందజేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పూరించిన ఫారాలను ఓటర్లు జూలై 24 (24.07.2026) లోపు సంబంధిత దీూాలకు తప్పనిసరిగా సమర్పించాలని, నిర్ణీత గడువులోగా ఫారాలు అందజేయని ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో చేర్చబడవని ఆయన పేర్కొన్నారు. అనంతరం జూలై 31 (31.07.2026) నాడు ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని, దానిపై వచ్చే క్లెయిమ్లు, అభ్యంతరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం అక్టోబర్ 1 (01.10.2026) నాడు తుది ఓటర్ల జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని వెల్లడించారు. ఈ సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అధికారులు కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల పరిధిలోని దీూాలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు (దీూాలు), తహశీల్దార్ కార్యాలయ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతు వేదికలో విత్తనాల మేళా కార్యక్రమం

సత్తుపల్లి జూన్ 23 (వుదయం ప్రతినిధి )సత్తుపల్లి శాసన సభ్యులు డా మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కొత్తూరు రైతు వేదికలో జరిగిన రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమంలో పాల్గొన్నవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి తీసుకువస్తూ నానో డి ఏ పి ,నానో యూరియా ఒక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు ప్రస్తుత యూరియా కొరతను నివారించడానికి మరియు రైతులకు నాణ్యమైన విత్తనాలను అతి తక్కువ ధరలకు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చల్లగుళ్ల కృష్ణయ్య ,కొత్తూరు సర్పంచ్,ఉప సర్పంచ్,అగ్రికల్చర్ ఏడి శ్రీనివాస్ రెడ్డి ఏవో ఏఈఓ వ్యవసాయం మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు



చర్ల, జూన్ 23: (వుదయం ప్రతినిధి) భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, ప్రముఖ జాతీయవాది డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా చర్ల మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కౌన్సిల్ సభ్యుడు బాబా పాహీం, బీజేపీ మండల జనరల్ సెక్రటరీ బి. సందీప్ హాజరై శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్ మాట్లాడుతూ, దేశ సమైక్యత, జాతీయత పరిరక్షణ కోసం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలు, దేశాభివృద్ధి కోసం చూపిన మార్గదర్శకత్వం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి తమ గౌరవాన్ని చాటుకున్నారు. దేశభక్తి భావనతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు పి. వినయ్, మడకం సమ్మయ్య, మడకం విష్ణు, ఎస్. జోగారావు తదితరులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిస్సహాయ ఆదివాసి కుటుంబానికి దాతల చేయూత

### కృత్రిమ కాలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన సామాజికవేత్త



చర్ల, జూన్ 23: (వుదయం ప్రతినిధి) కాళ్లు కోల్పోయి, చేతులు సరిగా పనిచేయని స్థితిలో కుటుంబ పోషణకు అసమర్థుడైన ఓ ఆదివాసికి దాతలు తమ వంతు సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

చర్ల మండలంలోని మారుమూల బక్కచింతలపాడు గ్రామానికి చెందిన ఇడమయ్య గతంలో జరిగిన ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయాడు. చేతులు కూడా చచ్చుబడిపోవడంతో సాధారణ పనులు చేసుకోలేని పరిస్థితిలో ఉన్నాడు. అతడిని భార్య సుశీల కన్నబిడ్డలా చూసుకుంటూ, కుటుంబ పోషణ బాధ్యతను తన భుజాలపై వేసుకుని కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తోంది. అయితే మారుమూల గ్రామం కావడంతో ఉపాధి అవకాశాలు సరిగా లేక కొన్నిసార్లు కుటుంబం పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇడమయ్య కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలను కొందరు పాత్రికేయుల ద్వారా తెలుసుకున్న దాతలు స్పందించి ఆర్థిక సహాయం అందించారు. చర్ల మండలంలో ఉపాధ్యాయుడిగా, మండల విద్యాశాఖ అధికారిగా సేవలందించిన కె.వి. నరసింహారావు కుమారుడు కాముని శివరామకృష్ణ రూ.10,000, హైకోర్టు న్యాయవాది సి.వి. సతీష్ రూ.5,000, టీవీ9 విలేకరి కర్ర అనిల్ రెడ్డి రూ.5,000, చర్లకు చెందిన వ్యాపారి యడారి భూపతి రూ.2,000 చొప్పున మొత్తం రూ.22 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళీకృష్ణ చేతుల మీదుగా ఇడమయ్య, సుశీల దంపతులకు అందజేశారు.

అదే సమయంలో ఇడమయ్యకు మరో శుభవార్త అందింది. భద్రాచలానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త బిర్రు సుధాకర్ అతడికి కృత్రిమ కాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చీమలమర్రి మురళీకృష్ణ దాతల సేవాభావాన్ని కొనియాడారు. ఇడమయ్య కుటుంబానికి మరింత మంది దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు కుటుంబ పరిస్థితిని వివరించి, ఇడమయ్యకు వికలాంగుల పెన్షన్ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.

# రైతులు విత్తన మేళాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 23 (వుదయం ప్రతినిధి) రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. మంగళవారం పాల్వంచ మండలం జగన్నాధపురం రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను ఆమె ప్రారంభించారు. అనంతరం మేళాలో ఏర్పాటు చేసిన విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి, విత్తనాల ప్యాకెట్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి వాటి ప్రామాణికతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన, నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు అందించేందుకు వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. రైతు వేదికలలో నిర్వహిస్తున్న ఈ విత్తన మేళాల్లో సన్న రకాల వరి విత్తనాలు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. జిల్లాలోని 43 రైతు వేదికల ద్వారా విత్తన మేళాలు నిర్వహిస్తున్నామని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ పేర్కొన్నారు. యూరియా బుకింగ్‌ను యాప్ ద్వారా నిర్వహిస్తున్నామని, రైతులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరియా బుకింగ్ యాప్, విత్తన మేళాలపై రైతుల్లో అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయం, విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, వ్యవసాయ అవసరాలన్నీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు.

అనంతరం విత్తన మేళా ద్వారా విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు, యూరియా బుకింగ్ ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతులకు కలెక్టర్ చేతుల మీదుగా విత్తనాలు, యూరియాను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, తహసీల్దార్ ధారా ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యను నిర్లక్ష్యం చేస్తే ఊరుకోం: నీతూ సింగ్




నల్గొండ జూన్ 23 (వుదయం ప్రతినిధి) నల్గొండలో ఏబీవీపీ పాఠశాలల బంద్ విజయవంతంప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నల్గొండ జిల్లా కేంద్రంలో పాఠశాలల బంద్ నిర్వహించారు. ఏబీవీపీ జాతీయ కార్యసమితి సభ్యురాలు నీతూ సింగ్ మాట్లాడుతూ విద్య ప్రతి విద్యార్థి ప్రాథమిక హక్కు అని, అందరికీ సమానంగా నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ అనేక సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం, ప్రహరీ గోడలు, క్రీడా మైదానాలు వంటి మౌలిక వసతుల కొరత ఉందని తెలిపారు. సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేలకుపైగా పాఠశాలలకు సరైన మౌలిక వసతులు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థుల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు, అదనపు వసూళ్లతో తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, పేద, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్ల కేటాయింపు నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని కోరారు.

ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే చర్యలను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేపడతామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ యూనివర్సిటీస్ కో-కన్వీనర్ మౌనేశ్వర్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్, శివ, కార్యకర్తలు లక్ష్మీనివాస్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నిరంతర ప్రక్రియగా కొనసాగాలి

### ప్రతి శాఖ ప్రత్యేక డాక్యుమెంటేషన్ రూపొందించాలి -- జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన ప్రత్యేక అధికారి శ్రీధర్ ఐఏఎస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 23 (వుదయం ప్రతినిధి) ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను 99 రోజుల కార్యాచరణకే పరిమితం చేయకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని జిల్లా ప్రత్యేక అధికారి, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్ ఐఏఎస్ సూచించారు. అలాగే ప్రతి శాఖ తమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక డాక్యుమెంటేషన్ రూపొందించి, "బిఫోర్ అండ్ ఆఫ్టర్" ఫోటోలతో సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణగౌడ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి శ్రీధర్ ఐఏఎస్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో వివిధ శాఖలు సాధించిన పురోగతిని వివరించారు. ప్రజావాణి, గ్రామసభల ద్వారా అందిన 16,549 దరఖాస్తుల్లో 11,309 పరిష్కరించగా, మరో 5,240 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నట్లు తెలిపారు. ఫైల్ క్లియరెన్స్, పారిశుధ్యం, వైద్య ఆరోగ్య సేవలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో జిల్లా గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు. గృహనిర్మాణ రంగంలో 4,727 గృహప్రవేశాలు నిర్వహించడంతో పాటు ఇందిరమ్మ గృహాల కోసం రూ.385.55 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. 2,095 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, 2,036 కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో 21,952 మంది రైతులకు



సన్నబియ్యానికి బోనస్‌గా రూ.67.81 కోట్లు చెల్లించగా, 40,742 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 5,249 మంది రైతులకు రూ.96.63 కోట్లు అందించినట్లు చెప్పారు. రాష్ట్రంలోనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను మొదట పూర్తి చేసిన జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం నిలిచిందని తెలిపారు. రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ పథకాల ద్వారా వేలాది మంది రైతులకు ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. అటవీ శాఖ తరఫున కృష్ణగౌడ్ మాట్లాడుతూ ప్లాంటేషన్ కార్యక్రమాలు, వెదురు సాగు ప్రోత్సాహం, పోడు వ్యవసాయం నియంత్రణకు గిరిజనుల్లో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ గిరిజనులు, పీవీటీజీ కుటుంబాల సంక్షేమం, విద్య, వైద్యం, తాగునీరు, జీవనోపాధి మెరుగుదల కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ గోదావరి నది తీర పునరుద్ధరణ కార్యక్రమం ద్వారా సాధించిన ఫలితాలను వివరిస్తూ, దశాబ్దకాలంగా చెత్త డంపింగ్ కేంద్రంగా మారిన ప్రాంతాన్ని ప్రజల భాగస్వామ్యంతో శుభ్రపరిచి ఐదు ఎకరాల భూమిని తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. 10 వేల యూకలిప్టస్ మొక్కల నాటకం సహా పలు చర్యలు విజయవంతంగా అమలు చేసినట్లు చెప్పారు.

జిల్లా ప్రత్యేక అధికారి శ్రీధర్ ఐఏఎస్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను మిషన్ మోడ్‌లో సమర్థవంతంగా అమలు చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని, ప్రతి శాఖ లక్ష్యాలను నిర్దేశించుకుని కార్యాచరణ ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు. శాఖలు సాధించిన విజయాలు, వినూత్న కార్యక్రమాలు, ఎదురైన సవాళ్లు, ప్రజలకు కలిగిన ప్రయోజనాలను పొందుపరుస్తూ సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్రనాథ్, డీఆర్‌ఓ పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

**ఫీజులు అధికంగా వసూలు చేసే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి -- ఎస్ఎఫ్ఐ డిమాండ్**
**ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కొప్పుల రవీందర్**

**భద్రాచలం, 23/06/26, వుదయం ప్రతినిధి :** విద్యను వ్యాపార వస్తువుగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాచలం డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రమాదేవికి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొప్పుల రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అనేక సమస్యలతో సతమతమవుతోందన్నారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలు నిధుల కొరత, మౌలిక సదుపాయాల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు యథేచ్ఛగా ఫీజులు పెంచుతూ విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేశాయని విమర్శించారు. విద్య హక్కు అయినప్పటికీ ప్రస్తుతం అది ధనికులకు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలు ప్రతి విద్యా సంవత్సరంలో ఫీజులను పెంచుతూ తల్లిదండ్రులపై వేలాది రూపాయల అదనపు భారం మోపుతున్నాయని ఆయన అన్నారు. అడ్మిషన్ ఫీజులు, ప్రత్యేక అభివృద్ధి నిధులు, స్మార్ట్ క్లాస్ ఫీజులు, యాక్టివిటీ ఫీజులు, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు వంటి పేర్లతో భారీ మొత్తాలను వసూలు చేస్తున్నప్పటికీ వాటిపై సరైన నియంత్రణ లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి




అన్ని విద్యాసంస్థలకు ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు, షూస్, సాక్స్, టైలు, బెల్టులు, బ్యాగులు వంటి వస్తువులను తమ యాజమాన్యం సూచించిన దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయని విమర్శించారు. మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే వస్తువులను కూడా అధిక ధరలకు విక్రయించి తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు స్వేచ్ఛగా ఎక్కడైనా కొనుగోలు చేసుకునే హక్కు కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని రవీందర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అనేక పాఠశాలల్లో సరిపడా తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని చోట్ల చెట్ల కింద బోధన కొనసాగుతున్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్యాన్లు, ఫర్నిచర్, ప్రహరీ గోడలు, క్రీడా మైదానాలు వంటి కనీస సదుపాయాలు కూడా లేని పాఠశాలలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, ఖాళీ పోస్టుల కారణంగా విద్యార్థుల చదువులు ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు. ఒకే ఉపాధ్యాయుడు అనేక తరగతులకు బోధించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని అన్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, తాగునీరు, ఆరోగ్య పరీక్షలు, క్రీడా సామగ్రి, గ్రంథాలయాలు, డిజిటల్ తరగతి గదులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకపోతే సమాజంలో విద్యా అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లల విద్య కోసం అప్పులు చేసే పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను ప్రభుత్వం గుర్తించి విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకురావాలని కోరారు. విద్యను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వదిలేయకుండా ప్రభుత్వమే బాధ్యతగా ముందుకు వచ్చి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి మండలంలో విద్యాసంస్థల పనితీరును సమీక్షించే కమిటీలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ప్రభుత్వ నిధులను పెంచి విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరింది. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం, ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ అరికట్టడం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం ఉద్యమాలు చేపడుతుందని కొప్పుల రవీందర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందువర్ధన్, సాయికుమార్, కిషోర్, ప్రవీణ్, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఈఓ రమాదేవి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.



# మున్సిపల్ సర్వసభ్య సమావేశం...

కోరుట్ల జూన్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి మంగళవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించగా ఇట్టి సమావేశానికి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విచ్చేశారు ఈ సందర్భంగా పట్టణంలోని పలు సమస్యలపై ఎమ్మెల్యే చర్చించారు ప్రతి నీటి బొట్టును సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు బోర్ల ద్వారా నీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు మున్సిపల్ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులందరికీ మాట్లాడే అవకాశం కల్పించాలని ప్రతి కౌన్సిలర్ కు మైక్ సౌకర్యం ఇవ్వాలని కోరారు కోరుట్ల లోని ప్రభుత్వ భూముల మ్యాపింగ్ ప్రక్రియ చేపడుతున్నందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు రాజకీయ విమర్శలు చేయడం నా ఉద్దేశం కాదని ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు కోరుట్లలోని గడి బురుజు భూములను రక్షించడం చాలా ముఖ్యమైన అంశమని వాటిని కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు వర్షాల కారణంగా కొన్ని వీధుల్లో వర్షపు నీరు నిలిచిపోయే సమస్యను అధికారుల దృష్టికి తెచ్చారు ఈ సమావేశంలో మున్సిపల్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ కమిషనర్ వి రాఘవేంద్ర పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన యువతకు సువర్ణావకాశం
# ఐటిడిఏ ఉచిత శిక్షణతో ఉపాధికి బాటలు

**కంప్యూటర్, బ్యూటీషియన్ కోర్సుల్లో పరిమిత సీట్లు -- ఉచిత భోజనం, వసతి, సర్టిఫికెట్‌తో ఉద్యోగ అవకాశాలు**
**జూలై 6లోపు నమోదు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచన**



భద్రాచలం, జూన్ 23 (వుదయం ప్రతినిధి):గిరిజన యువత ఆర్థికంగా స్వావలంబన సాధించి సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని, ఆ లక్ష్యంతోనే భద్రాచలం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ఆధ్వర్యంలో యువజన శిక్షణా కేంద్రం (ౕజ) ద్వారా ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో వివిధ రంగాలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం కంప్యూటర్ కోర్సుకు ఒక బ్యాచ్, బ్యూటీషియన్ కోర్సుకు రెండు బ్యాచ్‌లలో మాత్రమే పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని, అర్హులైన అభ్యర్థులు వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు.

18 నుండి 33 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన షెడ్యూల్డ్ ట్రైబ్ (ఎస్టీ) యువతీ, యువకులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత తమ విద్యార్హతలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమాల ప్రధాన లక్ష్యం కేవలం కోర్సు పూర్తి చేయించడం మాత్రమే కాకుండా యువతకు ఉపాధి కల్పించడం కూడా అని బి. రాహుల్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఉద్యోగ మార్కెట్‌లో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకొని శిక్షణా పాఠ్యాంశాలను రూపొందించామని చెప్పారు. కంప్యూటర్ కోర్సులో కంప్యూటర్ ప్రాథమిక పరిజ్ఞానం, ఆఫీస్ అప్లికేషన్లు, డేటా ఎంట్రీ, ఇంటర్నెట్ వినియోగం, డిజిటల్ సేవలపై శిక్షణ అందించనున్నట్లు వివరించారు. అలాగే బ్యూటీషియన్ కోర్సులో ఆధునిక బ్యూటీ టెక్నిక్స్, హెయిర్ కేర్, స్కిన్ కేర్, మేకప్, సెలూన్ నిర్వహణ, కస్టమర్ సర్వీస్ తదితర అంశాలపై సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు స్వయం ఉపాధి ద్వారా బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేసుకోవడంతో పాటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణా కాలమంతా అభ్యర్థులకు పూర్తిగా ఉచిత భోజనం, వసతి సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే యువతకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. శిక్షణ పూర్తయ్యాక గుర్తింపు పొందిన సర్టిఫికెట్ అందజేయడంతో పాటు ఉద్యోగ అవకాశాల కల్పనకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

గిరిజన యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఇప్పటికే ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు శిక్షణా కార్యక్రమాల ద్వారా అనేక మంది గిరిజన యువత ఉద్యోగాలు సాధించి తమ జీవితాలను మార్చుకున్నారని అధికారులు తెలిపారు. కొంతమంది స్వయం ఉపాధి రంగంలోకి అడుగుపెట్టి విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదిగారని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అరుదైన అవకాశాన్ని గిరిజన యువత నిర్లక్ష్యం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విజ్ఞప్తి చేశారు. అర్హులైన యువతీ, యువకులు జూలై 6వ తేదీ లోగా తమ లగేజీతో నేరుగా వైటీసీ శిక్షణా కేంద్రానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. భవిష్యత్తులో మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉపాధి ఆధారిత కోర్సులను కూడా ప్రవేశపెట్టే దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఐటిడిఏ అధికారులు వెల్లడించారు. గిరిజన యువత అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 7993102529 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాల కార్యక్రమం...

**వ్యవసాయ శాఖ మంత్రితో వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్**



జగిత్యాల జూన్ 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జగిత్యాల రైతుల పక్షాన వ్యవసాయం సన్న వడ్ల సాగు పై సూచనలు సలహాలు తెలిపి అనంతరం రైతులకు 100శాతం సబ్సిడీ పై కంది చిరు సంచుల విత్తనాలు పంపిణీ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాస్త్ర వేత్తల వ్యవసాయ అధికారులు సలహాలు సూచనలు పాటించాలని సహజ వ్యవసాయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయన్నారు అందువల్లనే వలంతరి క్షేత్రంలో విద్యార్థుల కోసం కేంద్రీయ విద్యాలయానికి 5ఎకరాలు కేటాయించామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాలంతరి లో ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి సారించారని లక్ష్మీపూర్ లో సీడ్ ప్రాసెస్ యూనిట్ పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు రైతులు పండ్లు కూరగాయలు ఆయిల్ ఫాం సాగు పై దృష్టి సారించాలన్నారు జగిత్యాల రైతు బజార్ రైతుల పాలిట వరంలా మారిందని హోల్ సేల్ మార్కెట్ లో వివిధ జిల్లాల నుండి కూరగాయలు విక్రయాలు జరుగుతున్నాయని బిట్ బజార్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్ త్వరలో ప్రారంభం కానుందన్నారు రైతులు తెగుళ్లు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాల్సి ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహిస్తుందని రైతులు ఉపయోగించుకోవాలన్నార వరి మొక్కజొన్న పంట కొనుగోలు లో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి సర్పంచ్ లు గోడిసెల గంగాధర్ సంగేపు మహేష్ సైంటిస్ట్ విజయ్ భాస్కర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి పెండెం రాములు బాల ముకుందం ఉప సర్పంచ్ గంగాధర్ ఏడిఏ తిరుపతి నాయక్ ఏఓ వినీల ఏఈఓ నాగరాజు మంజుల మాజీ ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి సురేష్ సతీష్ శంకర్ గంగారెడ్డి నారాయణ మల్లేశం పంబాలరాము శ్రీదర్ మహేష్ శరత్ రావు ప్రవీణ్ రావు సాయి రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సంచలనం సృష్టించిన హత్య కేసు ఛేదించిన మెట్పల్లి పోలీసులు...

మెట్ పల్లి జూన్ 23 (వుదయం విలేకరి ) మెట్పల్లి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 20 6 2026 శనివారం సాయంత్రం సమయంలో జరిగిన దాసరి రాజేంద్రప్రసాద్ అనుమానాస్పద మృతి కేసును మెట్పల్లి పోలీసులు ఛేదించారు జిల్లా సుపరింటెండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్పల్లి డీఎస్పీ ఏ రాములు పర్యవేక్షణలో మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు నేతృత్వంలో మెట్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి కిరణ్ కుమార్ ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ జి నవీన్ కుమార్ మల్లాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ అనిల్ కుమార్ సిబ్బంది సమన్వయంతో దర్యాప్తు నిర్వహించి కేసును ఛేదించారు వివరాల్లోకి వెళితే మెట్పల్లి పట్టణ ఆదర్శ నగర్ కు చెందిన దాసరి రాజేంద్రప్రసాద్ (55) వృత్తిరీత్యా బిల్డర్ గా పని చేస్తూ కొత్త ఇళ్ల నిర్మాణాలు చేపడుతూ ఉండేవారు ఈ క్రమంలో హనుమాన్ నగర్ లో నిర్మిస్తున్న ఇంటి వద్ద టైల్స్ పెయింటింగ్ పనుల కోసం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గౌతమ్ కుమార్ అనే కార్మికుడిని పనిలో పెట్టుకున్నారు తేదీ 20 6 2026న రాత్రి సమయంలో రాజేంద్రప్రసాద్ హనుమాన్ నగర్ లో నిర్మిస్తున్న ఇంటి కాంపౌండ్ లోపల తలకు తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు ఇట్టి విషయమై మృతుడి భార్య దాసరి యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెట్పల్లి పోలీస్ స్టేషన్ లో మొదట అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు దర్యాప్తులో భాగంగా సంఘటన స్థల పరిశీలన మృతదేహంపై ఉన్న గాయాలు మృతుడి మెడలో ఉన్న బంగారు చైన్ కనిపించకపోవడం కుటుంబ సభ్యులు సాక్షుల వాంగ్మూలాలు సాంకేతిక ఆధారాలు ఇతర ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించగా ఇది హత్యగా నిర్ధారణ అయింది అనంతరం కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు కొనసాగించగా మృతుడి వద్ద పని చేస్తున్న గౌతమ్ కుమార్ పై పోలీసులకు అనుమానం ఏర్పడింది నిందితుడి పట్టుకొని విచారించగా నేర అంగీకరించాడు విచారణలో నిందితుడు గౌతమ్ కుమార్ (23) ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్ జిల్లా బంస్గావ్ మండలం బర్దిహా గ్రామం కి చెందిన గౌతమ్ కుమార్ నేరాన్ని అంగీకరించాడు నిందితుడు గత కొన్ని రోజుల క్రితం బతుకుదెరువు నిమిత్తం తెలంగాణ రాష్ట్రం జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణానికి వచ్చాడు ఇక్కడ కొత్తగా



నిర్మిస్తున్న ఇండ్లలో టైల్స్ వర్క్ పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు ప్రస్తుతం మెట్పల్లి పట్టణంలోని ఆదర్శనగర్ లో అద్దెకు ఉంటున్నాడు ఈ క్రమంలో సుమారు మూడు నెలల క్రితం మెట్పల్లి పట్టణానికి చెందిన దాసరి రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తి హనుమాన్ నగర్‌లో కొత్త ఇంటి నిర్మాణం చేపడుతుండగా ఆ ఇంటిలో టైల్స్ పెయింటింగ్ పనులు చేయడానికి టేకేదార్ సునీల్ నిందితుడు పనిలో చేర్పించాడు నిందితుడు తనకు వచ్చే కూలీ డబ్బులు సరిపోవడం లేదని భావించి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రాజేంద్రప్రసాద్ మెడలో ఉన్న బంగారు చైన్ చేతికి ఉన్న బంగారు ఉంగరాన్ని దొంగిలించాలని నిర్ణయించుకున్నాడు అదే సమయంలో పని సక్రమంగా చేయడం లేదని రాజేంద్రప్రసాద్ పలుమార్లు మందలించడంతో అతనిపై కోపం పెంచుకున్నాడు అతన్ని కొట్టి బంగారు వస్తువులు తీసుకుంటే తనను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేస్తాడని చంపి బంగారు వస్తువులు తీసుకుంటే ఎవరూ పట్టుకోలేరని భావించి ముందుగానే పథకం వేసుకున్నట్లు తెలిపాడు సంఘటనకు ముందు నిందితుడు ఒక గొడ్డలిని కొనుగోలు చేసి సిద్ధం చేసుకున్నాడు తేదీ 20 6 2026 న నిర్మాణ స్థలం వద్ద రాజేంద్రప్రసాద్ తో వాగ్వాదం జరిగిన అనంతరం నిందితుడు తన వద్ద ఉన్న గొడ్డలితో అతని తలపై బలంగా కొట్టి హత్య చేసి అతని మెడలో ఉన్న బంగారు చైన్ తీసుకొని వెళ్లినట్లు వెల్లడించాడు సంఘటన అనంతరం తనపై అనుమానం రాకుండా ఉండేందుకు ఏమీ తెలియనట్లు రాజేంద్రప్రసాద్ ఇంటికి వెళ్లి రాజేంద్రప్రసాద్ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని అతని భార్యకు చెప్పాడు అనంతరం తిరిగి సంఘటన స్థలానికి వెళ్లి గొడ్డలిని పెయింట్ బకెట్ లో పెట్టుకొని ఆదర్శ నగర్ లోని మృతుడు నివాసం ఉండే ఇంటి వద్ద మెట్ల కింద దాచిపెట్టినట్లు తెలిపాడు నిందితుడి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు మృతుడు దాసరి రాజేంద్రప్రసాద్ మెడలో నుండి దొంగిలించిన బంగారు చైన్ (బంగారు గణపతి లాకెట్‌తో కలిపి మొత్తం బరువు 7.25 (గ్రాములు) నిందితుడు ఉపయోగించిన ఐ టెల్ స్మార్ట్ ఫోన్ సంఘటన సమయంలో నిందితుడు ధరించిన షర్టు ప్యాంటు (రక్తపు మరకలతో) నేరానికి ఉపయోగించిన హీరో హోండా స్ప్లెండర్ బైక్ (రిజిస్ట్రేషన్ నెంబర్ ఏ పి 29 జి 6199) హత్యకు ఉపయోగించిన ఇనుప గొడ్డలి (చెక్క పిడి/కామాతో సహా) దానిని దాచిన పెయింట్ బకెట్ నిందితుడిని అరెస్ట్ చేసి తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది ఇట్టి కేసును ఛేదించడంలో కృషి చేసిన మెట్పల్లి సీఐ బి సురేష్ బాబు ఎస్ఐ పి కిరణ్ కుమార్ ఇబ్రహీంపట్నం ఎస్ఐ జి నవీన్ కుమార్ మల్లాపూర్ ఎస్ఐ ఏ అనిల్ కుమార్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు...

కోరుట్ల జూన్ 23 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరింటెండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్పల్లి డి.ఎస్.పి రాములు పర్యవేక్షణలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ కె లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు మంగళవారం కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత కొత్త కొత్త వ్యక్తుల పరిచయాలతో మొదట రుచి (ఫస్ట్ టెస్ట్) ఎలా ఉంటుందో తెలుసుకోవాలని కోరికతో మత్తు పదార్థాల వైపు ఆకర్షించబడుతున్నారు దానివల్ల ఒక మనిషి తన యొక్క విచక్షణ జ్ఞానం కోల్పోయి శరీరంలోని ముఖ్యమైన అవయవాలు బ్రెయిన్ హార్ట్ లివర్ కిడ్నీ ఊపిరితిత్తులు ఆ రక్తం నాడి వ్యవస్థ పైన మత్తు పదార్థాల ప్రభావం వలన మంచి ఆరోగ్యాన్ని దృఢమైన శరీరాన్ని కోల్పోయి తాను జీవితంలో ఏదీ సాధించలేని నిస్సహాయుడిగా మిగిలిపోతారని ఇలాంటి చెడు అలవాట్ల వలన మనిషి తన జీవితంలో ఉన్నత శిఖరాలను లక్ష్యాలను అందుకోలేక పోతాడని తెలియజేస్తూ యువత మత్తు పదార్థాల వైపు బానిసలు కాకుండా క్రీడల పైన ఆసక్తి చూపించి ప్రతి ఒక్కరు ఏదో ఒక లక్ష్యాన్ని గుర్తుంచుకొని దానిని చేరుకోవడానికి కష్టపడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెహమాన్ సాహితీ లెక్చరర్లు సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

